కొమ్ము శ్రీనివాస్ 96660 23180, 8096660656

తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :03, సంచిక : 03 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, బుధవారం ఏప్రిల్ 16, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur





# పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదు

- మంత్రివర్గ విస్తరణ అధిష్టానం పరిధిలో ఉంది
- సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి
- హైదరాబాద్ వీడి గ్రామాలకు తరలి వెళ్లాల్సిందే
- సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండండి
- విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి
- పార్టీ ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ సూచన

**హైదరాబాద్,ఏప్రిల్15(తెలుగు వెలుగు):** రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్న వేళ...ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ రెడ్డి సున్నితంగా హెచ్చరిక చేశారు. ఎవ్వరు కూడా పాటీ లైన్ దాటి మాట్లాడవద్దని అన్నారు. మంత్రివర్గ విస్తరణ అన్నది అదిష్టానం నిర్ణయమని కూడా స్పష్టం చేశారు. శంషాబాద్ నోవాటెల్ హోటల్‌లో జరిగిన కాంగ్రెస్ శాసనభాపక్ష సమావేశంలో సిఎం రేవంత్ మాట్లాడారు. తనకు మంత్రి పదవి రాకుండా జానా రెడ్డి అడ్డుకుంటున్నారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రచ్చ చేస్తే.. పదేళ్లు పార్టీని కాపాడుకున్న మమ్మల్ని కాదని.. వేరే పార్టీలు తిరిగొచ్చిన వారికి పదవులు ఇస్తారా అని ప్రేమ్‌సాగర్ రావు పరోక్షంగా ప్రభుత్వానికే వార్నింగ్ ఇచ్చారు. ఇలా ఒక్కొక్కరుగా కాంగ్రెస్ ఎమ్మెల్యే బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తుండటంపై సీఎం రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదంటూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు హెచ్చరికలు చేశారు. మంత్రి పదవులను అధిష్ఠానం చూసుకుంటుందని తెలిపారు. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలను హెచ్చరించారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ అని చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానందే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని అన్నారు. మీరు మాట్లాడేదంతా రికార్డవుతుందని హెచ్చరించారు.అలాగే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వివరాలు 2లో



## నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి ఛార్జ్‌షీట్

- ఛార్జ్‌షీట్‌లో సోనియా, రాహుల్ పేర్లు
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కాంగ్రెస్

**న్యూఢిల్లీ,15(తెలుగు వెలుగు):** 'నేషనల్ హెరాల్డ్' మనీ లాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటు–చేసుకుంది. ఈ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ అందులో వివరాలు 2లో

## కెసిఆర్ ఆదేశాలతోనే కొత్త పలుకులు

# భూముల అమ్మకంలో బిఆర్ఎస్‌తో పోటీ



- అప్పులు, భూముల అమ్మకంతో నడుస్తున్న ప్రభుత్వం
- పార్టీ జాతీయ అధ్యక్షుడి రేసులో లేను
- తెలంగాణలోనూ ఎన్‌డిఎ కూటమి ఏర్పాటు
- మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్15(తెలుగు వెలుగు):** తెలంగాణలో భూములు, మద్యం విక్రయాలు, అప్పులతో ప్రభుత్వాన్ని నడుపుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. భూముల అమ్మకంలో భారాసతో కాంగ్రెస్ పోటీ–పడుతోందన్నారు. హెచ్‌సీయూ అంశంలో తనపై కేసు పెడితే ఎదుర్కొనేందుకు సిద్ధమని తెలిపారు. అర్ధరాత్రి ఫ్లడ్ లైట్లు పెట్టి చెట్లను నరికిన ప్రభుత్వాలను చూశామా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. భాజపా రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు తొందరేమీ లేదని కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికకు మరో వారం రోజుల సమయం పట్టే అవకాశముందని తెలిపారు. వివరాలు 2లో

# ఏసీబీ వలలో అవినీతి చేపలు



## ఒకే రోజు నలుగురు అవినీతి అధికారులపై సోదాలు...

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్రంలో అవినీతి ఏమిరా పేచ్చి మీరి పోతుందో దీన్ని బట్టి చూస్తేనే అర్థమవుతుంది ఒకే రోజు నలుగురు అధికారులు ఏసీబీ వలలో చిక్కుకోవడం చూస్తుంటే ప్రభుత్వ అధికారులు ఏ మేర పని చేస్తున్నారో దీన్ని బట్టి చూస్తేనే తెలుస్తుంది.లంచం తీసుకుంటూ పట్టుబడ్డ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ విప్పర్ల శ్రీనివాస్ –గచ్చిబౌలిలో ఏసీబీ సోదాలు చేసి రూ.70 వేల నగదు స్వాదీనం చేసుకోగా.. ఆసిఫాబాద్ ఎస్సై రాజ్యలక్ష్మి 25,000 తీసు కుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు వల్ల పనిని పట్టుకున్నారు. నల్గొండ జిల్లాలో డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఇన్చార్జి ఏడి మిర్యాలగూడ సోమేశ్వరరావు ఏసిపి అధికారులకు పట్టుబడ్డారు. హుజురాబాద్ టిఎస్ఆర్టిసి డిపో మేనేజర్ పై చాకచక్యంగా వలపని పట్టుకున్నారు ఒకేరోజు ఎంతమంది అధికారులు ఏసీపీకి దొరికారంటే తెలంగాణలో ఏ ఏ శాఖలో ప్రతిరోజు ఎంత అవినీతి జరుగుతుందో వీరిని చూస్తేనే ప్రజలకు అవగాహతమవుతుంది ప్రభుత్వం ఈ అవినీతి అధికా రులపై ప్రత్యేక చొరవ చూపి తెలంగాణలో అవినీతిరహిత ప్రభుత్వంగా కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వానికి వివరాలు 2లో

# ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా తెలంగాణ

- ప్రభుత్వ ప్రైవేటు- భాగస్వామ్యంతో ఆర్థిక వ్యవస్థ పురోగతి
- ఇతర నగరాలకన్నా హైదరాబాద్‌లో 56శాతం వృద్ధిరేటు
- సిటిజన్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభోత్సవంలో శ్రీధర్ బాబు



**హైదరాబాద్,ఏప్రిల్15(తెలుగు వెలుగు):** గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్ మారిందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇక్కడ కమర్షియల్ స్పేస్‌కు డిమాండ్ బాగా పెరిగిందని చెప్పారు. అమెరికాకు చెందిన సిటిజన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో సిటిజన్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సెంటర్‌ను మంత్రి ప్రారంభించిన సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడారు. దిల్లీ, చెన్నైలాంటి మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్‌లో 56 శాతం వృద్ధి రేటు ఉంది. ఈ క్రమంలో తెలంగాణ దేశంలో 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదిగేందుంకు చేస్తున్న ప్రయత్నానికి దోహదపడుతుందని మంత్రి అన్నారు. ప్రస్తుతం బలమైన ప్రభుత్వ ప్రైవేటు–భాగస్వామ్యంతో తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వేగంగా ముందుకు సాగుతోందని ఆయన వెల్లడించారు. గతేడాది రిటైల్ వివరాలు 2లో



## సిఎం రేవంత్ కేసుపై హైకోర్టు విచారణ

**హైదరాబాద్,ఏప్రిల్15(తెలుగు వెలుగు):**

గతంలో గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. గోపన్‌పల్లిలోని భూ వివాదంలో ఓ వ్యక్తి ఫిర్యాదుతో.. 2016లో రేవంత్‌రెడ్డిపై కేసు నమోదైంది. ప్రస్తుతం ఆ కేసు రంగారెడ్డి జిల్లా కోర్టులో విచారణలో ఉంది. కేసును కొట్టివేయాలంటూ 2020లో రేవంత్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్.. పిటిషన్‌ను వేరే బెంచ్‌కు బదిలీ చేయాలని రిజిస్ట్రీని ఆదేశించారు.

# పింక్‌బుక్‌లో బెదిరింపు నేతల పేర్లు

- ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని వదిలిపెట్టం
- రజతోత్సవ సభకు రాకుండా బెదిరింపులు
- వేధించే నాయకులు, అధికారులను వదలబోం
- సన్నాహక సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ఘాటు వ్యాఖ్యలు



**కామారెడ్డి,ఏప్రిల్15(తెలుగు వెలుగు):** ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లను బరాబర్ పింక్ బుక్కులో రాసుకుంటాం.. బెదిరింపులకు పాల్పడేవారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేదే లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధిస్తున్న కాంగ్రెస్ నాయకులపై ఎమ్మెల్సీ కవిత ఫైర్ అయ్యారు. బాన్సువాడలో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో కవిత పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంత మంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు– తెలిసింది. కేసులు పెట్టించే పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన వాళ్లను క్షమించే ప్రసక్తే లేదు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఎవరైనా వివరాలు 2లో

తెలంగాణ తెలుగు-వెలుగు — తెలుగు జాతీయ దినపత్రిక — ప్రతిక్షణం ప్రజల పక్షం

## ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

రంగంలో 1.8 మిలియన్ చదరపు అడుగుల స్పేస్‌ను సంస్థలు లీజుకు తీసుకున్నాయి. ఆమ్జెన్, గ్లోబల్ లాజిక్, ఎలీ లిల్లీ, మారియట్, సిగ్నాలాంటి అంతర్జా తీయ సంస్థలు నగరానికి వచ్చాయి. ఏడాది వ్యవధిలో 70కి పైగా గ్లోబల్ కేపబులిటీ సెంటర్‌లు ఏర్పాటయ్యాయి. 2030 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటా ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటు-ంది. పెట్టు-బడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయి. ప్రభుత్వంపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని శ్రీధర్‌బాబు అన్నారు. అమెరికాకు చెందిన ఫైనాన్షియల్ సేవల దిగ్గజం సిటిజన్ ఫైనాన్షియల్ గ్రూప్ తాజాగా హైదరాబాదులో టెక్ కంపెనీ కాగ్నిజెంట్ తో జతకట్టి తన గ్లోబల్ కెపాసిటీ సెంటర్ ఏర్పాటు చేసింది. ఇది హైదరాబాదులోని కాగ్నిజెంట్ క్యాంపస్ లోపలే ఉంటుందని కంపెనీ పేర్కొంది. వాస్తవానికి ఇదొక ఇన్నోవేషన్ హబ్ మాదిరిగా వర్క్ చేస్తుందని కంపెనీ వెల్లడించింది. ఈ జీసీసీ ఏర్పాటు- ద్వారా మార్చి 2026 నాటికి కొత్తగా 1000 హై వ్యాల్యూ కలిగిన ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని వెల్లడించాయి. ఈ సెంటర్ బ్యాంకింగ్ సంస్థలకు రానున్న కాలంలో థర్డ్ పార్టీ సంస్థలపై ఆధారపడటాన్ని తగ్గిస్తుందని జీసీసీ పేర్కొంది. హైదరాబాద్‌లో దాదాపు 57,000 మంది సిబ్బందిని కలిగి ఉన్న కాగ్నిజెంట్, దాని ప్లాట్‌ఫారమ్‌లైన న్యూరో, ఎ÷-లోసోర్స్‌లను ఉపయోగించి సిటిజన్స్ జీసీసీకి అదనపు శక్తిని ఇవ్వనుంది. అలాగే క్లౌడ్, డేటా, సైబర్ సెక్యూరిటీ-, ఇంటెలిజెంట్ ఆటోమేషన్ రంగాల్లో భవిష్యత్తు అవసరాలకు తగిన ఉత్పత్తులను కంపెనీ అందించనుంది. అమెరికా చెందిన సిటిజన్స్ సంస్థ, కాగ్నిజెంట్ చేతులు కలపటంపై తెలంగాణ ఐటీ మంత్రి శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ రంగంలో ఆవిష్కరణలకు ప్రపంచ ప్రధాన కార్యాలయంగా మారిందని కాగ్నిజెంట్ ప్రతినిధి నాగేశ్వర్ చెరుకుపల్లి అన్నారు. పైగా అనేక జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ డెస్టినేషన్ గా మారింది. ప్రస్తుతం హైదరాబాదులో అత్యుత్తమ టాలెంట్ పూల్ అందుబాటులో ఉండటమే ప్రపంచ దేశాలకు చెందిన దిగ్గజ కంపెనీలను ఆకట్టుకోవటానికి కారణంగా నిపుణులు చెబుతున్నారు.

## కెసిఆర్ ఆదేశాలతోనే కొత్త పలుకులు

- ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలో బిఆర్ఎస్ నేతలు
- ప్రభుత్వం చేసే మంచి పనులు జీర్ణించుకోలేని గులాబీనేతలు
- ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై పొంగులేటి ఆగ్రహం



**హైదరాబాద్,ఏప్రిల్15(తెలుగు వెలుగు):** కాంగ్రెస్ పార్టీకి, ఇందిరమ్మ ప్రభుత్వానికి ప్రజలు మద్దతిచ్చారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలని పలువురు కోరుతున్నారంటూ భారాస ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడిన వారం నుంచే అధికార దాహంతో కూల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో పార్టీలు, మతాలు, కులాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని పొంగులేటి తెలిపారు. అర్హులైన అందరికీ సన్న బియ్యం అందిస్తున్నామని చెప్పారు. ఎస్సీ వర్గీకరణపై ఇప్పటికే జీవోను విడుదల చేశామన్నారు. 'భూభారతి' వచ్చాక కొత్త ప్రభాకర్‌రెడ్డి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. గతంలో అక్రమంగా భూములు కొల్లగొట్టారు. వాటిని భూభారతి ద్వారా ప్రభుత్వం తిరిగి తీసుకుంటుంది. అందుకే ఆయన భయాందోళనకు గురవుతున్నారు. కేసీఆర్ సూచన మేరకే ప్రభాకర్‌రెడ్డి ఆ వ్యాఖ్యలు చేశారు. 400 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకోవడాన్ని భారాస నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. భూభారతితో పేదల ఆస్తులను తిరిగి పేదలకు పంచుతాం. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూలుస్తామని పగటి కలలు కంటున్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి కేసీఆర్ ఆత్మ. ఈ ప్రభుత్వంపై మొదటి నుంచి కుట్రలు జరుగుతున్నాయి. వెంటనే సీఎం అయిపోవాలని తండ్రి, కుమారుడు చూస్తున్నారని పొంగులేటి వ్యాఖ్యానించారు. భారాస ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఖండించారు. ప్రభుత్వాన్ని పడగొట్టాలనే యత్నాన్ని కుట్రకోణంగా భావిస్తున్నామన్నారు. ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలపై విచారణ జరిపించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరతామని చెప్పారు. కుట్రకోణం ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఎవరూ సోషల్‌మీడియా వాడటం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై నెగిటివ్ ప్రచారం చేస్తుంటే.. ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పలువురు ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారని అన్నారు. వీకెండ్ రాజకీయాలు చేయొద్దని సూచించారు. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. పలువురు ఎమ్మెల్యేలను హెచ్చరించినట్లు తెలుస్తోంది. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠానం నిర్ణయమే ఫైనల్. దీనిపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని సీఎం తేల్చి చెప్పారు. మంత్రి పదవులపై ఒకరికి మించి మరొకరు లీకులు ఇస్తున్నారని అసహనం వ్యక్తం చేసిన సీఎం.. ఇష్టం వచ్చినట్లు- మాట్లాడితే మంత్రి పదవులు రావన్నారు. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు జాగ్రత్తగా పని చేసుకోవాలని సూచించారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై కొందరు ఆశావహులు బహిరంగంగానే తమ అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇవ్వకుంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఏకంగా హుకుం జారీ చేశారు. మరోవైపు.. మంత్రి పదవి విషయంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇలా మంత్రి వర్గ విస్తరణపై ఆశవహులు బహిరంగంగ మాట్లాతుండటంతోనే తాజాగా జరిగిన సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చినట్లు తెలిసింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు ప్రతి గ్రామంలో పర్యటించేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. రేపటి నుంచి జూన్ 2 వరకు ఎమ్మెల్యేలు గ్రామాల్లో పర్యటించాలి. నేను కూడా మే 1 నుంచి జూన్ 2 వరకు ప్రజలతో మమేకమవుతా. ప్రతిపక్షాల ప్రచారాన్ని నమ్మి.. బుల్డోజర్లు పంపిస్తున్నారని ప్రధాని మాట్లాడుతున్నారు. భాజపా, భారాస కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయి. పార్టీ, ప్రభుత్వ ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుంది. మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలి. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరిబిక్కిరవుతున్నారు. తెలంగాణ మోడల్‌పై దేశంలో చర్చ జరుగుతోంది. కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలనే భాజపా, భారాస ఒక్కటయ్యాయి. సన్నబియ్యం మన పథకం.. మన పేటెంట్, మన బ్రాండ్. భాజపా పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వట్లేదో చెప్పాలని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.మంత్రులు భట్టి విక్రమార్క,పొంగులేటి, శ్రీధర్ బాబు, పొన్నం, పిసిస చీఫ్ మహేశ్కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హెరాల్డ్ కేసులో ఇడి ఛార్జ్‌షీట్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురి పేర్లను పేర్కొంది. ఇప్పటికే ఈ కేసుతో ముడిపడి ఉన్న ఆస్తుల స్వాధీనానికి నోటీసులు జారీ చేసిన ఈడీ అధికారులు.. తాజాగా కాంగ్రెస్ ఎంపీలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు ఆ పార్టీ నేతలు శామ్ పిట్రోడా, సుమన్ దుబే పేర్లతో దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ కంప్లయింట్ దాఖలు చేశారు. దీనిపై ఏప్రిల్ 25న దిల్లీ ప్రత్యేక కోర్టు విచారణ చేపట్టనుంది.మరోవైపు, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేయడం ఇదే తొలిసారి. హరియాణాలో జరిగిన రియల్ ఎస్టేట్ ఒప్పందంతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ ఆరోపణలపై కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాను ఈడీ ప్రశ్నించిన కొన్ని గంటల వ్యవధిలోనే ఈ పరిణామం చోటు-చేసుకోవడం గమనార్హం. నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించి మనీలాండరింగ్ ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీని ఈడీ అధికారులు గతంలో పలుమార్లు విచారించిన విషయం తెలిసిందే. విదేశీ నిధులతో నేషనల్ హెరాల్డ్ పత్రికను పెంచి పోషించారన్న ఫిర్యాదుల మేరకు ఈడీ, సీబీఐ దర్యాప్తు చేశాయి. సీబీఐ విచారణ మధ్యలోనే నిలిచినప్పటికీ.. ఈడీ దర్యాప్తు మాత్రం కొనసాగుతోంది. ఇటీ-వల ఈ కేసులో 2023, నవంబరులో జప్తు చేసిన అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్)కు చెందిన రూ.661 కోట్ల విలువైన ఆస్తుల స్వాధీనానికి చర్యలు ప్రారంభించింది. ఇందులో భాగంగా నోటీసులు జారీ చేసింది. తాజాగా దిల్లీ ప్రత్యేక కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ.. తదుపరి విచారణను కొనసాగిస్తున్నట్లు- తెలిపింది.నేషనల్ హెరాల్డ్ ఆస్తుల్ని స్వాధీనం చేసుకోవడమనేది చట్టబద్ధమైన పాలన ముసుగులో ప్రభుత్వ ప్రాయోజిత నేరంగా కాంగ్రెస్ పేర్కొంది. తమ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఇతర నేతలపై ఛార్జిషీట్ దాఖలు చేయడం.. ప్రధాని, హోంమంత్రి ప్రతీకార రాజకీయాలు, బెదిరింపులకు పాల్పడటం తప్ప మరొకటి కాదని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ మండిపడ్డారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ, నాయకత్వం మౌనంగా ఉండబోవన్న ఆయన.. 'సత్యమేవ జయతే' అని 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. కాంగ్రెస్ అగ్రనేతల పేర్లతో ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేయడంపై ఆ పార్టీ ఎంపీ అఖిలేశ్ ప్రసాద్ సింగ్ స్పందించారు. ప్రతీకారంతో, విపక్ష నేతలను ఉచ్చులో పడేసేందుకు భాజపా ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. కానీ, ఇలాంటి చర్యలకు కాంగ్రెస్ భయపడదన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ జాతీయ అధ్యక్షుడి ప్రతిపాదనల్లో తన పేరు లేదని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. తమిళనాడులో ఎన్డీఏను పునరుద్ధరించామని.. తెలంగాణ లోనూ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నామన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ తమ పార్టీ నేత అని.. ఆయన అంశంపై అంతర్గతంగా చర్చించుకుంటామని తెలిపారు. మీడియాతో జరిగిన చిట్‌చాట్ సందర్భంగా పలు కీలక అంశాలపై స్పందించారు. తనను జాతీయ అధ్యక్షుడిగా నియమించనున్నట్టు వస్తున్న ప్రచారాలను ఖండిస్తూ.. ఇప్పటి వరకు దక్షిణాదిలో కేవలం రెండు రాష్ట్రాలకే అధ్యక్షుల నియామకం జరిగిందని, నన్ను జాతీయ అధ్యక్షుడిగా చేయాలన్న ప్రతిపాదన ఎక్కడా లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన అంశం ప్రస్తుతం పార్టీలో కానీ, కేంద్ర ప్రభుత్వంలో కానీ చర్చలో లేదని తెలిపారు. ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలను అనుసరించి భవిష్యత్తులో బీజేపీ తగిన నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో భూముల అమ్మకం ద్వారా ప్రభుత్వాన్ని నడపాలనే పద్ధతికి తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేశారు. భూములు అమ్మడం, అప్పులు చేయడం, మద్యం అమ్మకాలు... ఇవే ఆదాయం సమకూర్చే మార్గాలుగా ఈ ప్రభుత్వం భావిస్తోంది అంటూ ఆరోపించారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే పని చేసింది.. ఇప్పుడు కాంగ్రెస్ అదే మార్గాన్ని అనుసరిస్తోందని విమర్శించారు.

## భూముల అమ్మకంలో బిఆర్ఎస్‌తో పోటీ

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని చెట్ల కొట్టడంపై ప్రభుత్వాన్ని నిలదీశారు. ఒక్క చెట్టును కొట్టాలన్నా అనుమతి అవసరం. కానీ, ప్రభుత్వం చట్టాలను ఉల్లంఘిస్తూ హెచ్‌సీయు భూముల్లో చెట్లను కూల్చుతోందని విమర్శించారు. అటవీ ప్రాంతంలో జంతువులు ఉన్నాయని, తాను ట్విట్టర్‌లో పెట్టిన పోస్ట్‌కు కట్టు-బడి ఉన్నానని స్పష్టం చేశారు. అక్కడ జంతువులు ఉంది అవాస్తవమా అంటూ ప్రశ్నించారు. అలాగే, ఈ భూముల వెనుక మా ఎంపీ ఉంటే ఆ పేరును బయటపెట్టండని, ఎవరు అయినా తప్పు చేస్తే శిక్ష పడాల్సిందే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. యూనివర్సిటీ- అధికారులు కూడా ఈ భూములు హెచ్‌సీయువే అని స్పష్టంగా చెబుతున్నారని గుర్తు చేశారు. అలాగే హైదారాబాద్ లో ఉన్న పలు బిల్డింగ్ ల్లో ఎ÷-లాట్ లు ఖాళీగా ఉన్నాయి.. వాటిని కొనేందుకు ఎవరు రావడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేము పోరాడడం లేదు.. అక్కడ గ్రీనరీ అలానే ఉండాలని మా పోరాటమని అన్నారు. ఐఈ÷ఖ లో జంతువులు ఉన్న మాట వాస్తవం.. నా మీద కేసు పెట్టిన ఎదుర్కోవడానికి నేను సిద్ధం, ఎప్పుడు ఎన్నికలు జరిగిన కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోతుందని అన్నారు. వేరే రాష్ట్రం వ్యాపారస్తులు ఇక్కడ ప్రభుత్వాన్ని కూల్చుతారు వారికేమి పని.. వక్ఫ్ చట్టం పై ఆందోళన చేయడం అంటే భూ బకాసురులకు వత్తాసు పలికినట్టే అని వ్యాఖ్యానించారు. ఎంఐఎం కబ్జా దారులను పోగేసి ఆందోళన చేస్తుందని, కాకపోతే పేద ముస్లిములకు మాత్రమే ఆందోళన చేసే హక్కు వాళ్లకు ఉందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టం వల్ల ఏమీ నష్టమో చెప్పాలని.. ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం జరగదని, వక్ఫ్ చట్టం పైన మేము మా మేనిఫెస్టోలో పెట్టే చేశామని తెలిపారు. ఇక్కడ కూడా మైనారిటీ- వర్గాల్లోకి వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నామని, ఈ నెల 17న సన్నాహక సమావేశం ఉందని తెలిపారు. ముస్లిం ప్రార్థన మందిరాలకు వక్ఫ్ బోర్డు కు సంబంధం లేదని, మజీదుల ద్వారా వచ్చే ఆదాయంతో వక్ఫ్ బోర్డు నడవదన్నారు. ఎన్నికలన్నప్పుడు ఓటర్లందరిను కలుస్తాం.. బిఆర్ఎస్, కాంగ్రెస్, ఈ పార్టీ.. ఆ పార్టీ.. అని కాకుండా అందరినీ ఓట్లు- అడుగుతామని అన్నారు. ఏ పార్టీ అధికారం లోకి వచ్చిన ఆ పార్టీ పక్కన చేరి ఎంఐఎం ప్రాభల్యం పెంచుకుంటు-ందని అన్నారు. ఎంఐఎం చిన్నగా న్యూ సిటీ- లోకి వచ్చిందని.. ఎర్రగడ్డ, బొరబండ లాంటి చోట్ల ఆ పార్టీ కార్పొరేటర్ లు గెలిచారని అన్నారు. భవిష్యత్ లో హైదారాబాద్ ను కబ్జా చేసే ప్రయత్నం ఆ పార్టీ చేస్తుందని కీలక వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ లకి బిగ్ బాస్ అసదుద్దీన్ ఒవైసీ అని కామెంట్ చేసారు.

## ఏసీబీ వలలో అవినీతి చేపలు

(మొదటి పేజీ తరువాయి)



మొరపెట్టుకుంటున్నారు ఏ పని జరగాలన్న వారికి చేతులు తడిపిందే పని జరగడంలేదని రజిమెత్తుతున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అవినీతి తిమింగలాల పై ఒక దృష్టి పెట్టాలని కోరుతున్నారు.శేరిలింగంపల్లి వెస్ట్ జోన్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు.ఓ బాధితుడు ఫిర్యాదు మేరకు మంగళవారం మధ్యాహ్నం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా ఏసీబీ డైరెక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు.జోన్ కార్యాలయంలోని అర్బన్ బయోడైవర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ విప్పర్ల శ్రీనివాస్ ఫిర్యాదు దారుడి నుంచి రూ.2.2 లక్షల లంచం డిమాండ్ చేయగా.. రూ.70 వేలు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. విప్పర్ల శ్రీనివాస్ చాంద్రాయణ గుట్ట సర్కిల్ లో బయోడైవర్సిటీ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. చంద్రాయన్ గుట్ట సర్కిల్ పనికి సంబంధించి ఓ కాంట్రాక్టర్ వద్ద లంచం డిమాండ్ చేశాడు. మొక్కల పదార్థాల సరఫరాకు చెక్ మెజర్డ్ బిల్లులను క్లియర్ చేసేందుకు శ్రీనివాస్ లంచం డిమాండ్ చేశాడు. బాధితుడిని లంచం డబ్బులు తీసుకుని శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయానికి రావాలని సూచించాడు. దీంతో కాంట్రాక్టర్ అర్బన్ బయోడైవర్సిటి డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ తెలిపిన విధంగా శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలోని శ్రీనివాస్ వద్దకు వచ్చాడు. అతని వద్ద నుండి డబ్బులు తీసుకుంటూ శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో శ్రీనివాస్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు.

## నేటి నుంచి జపాన్ పర్యటనకు సిఎం రేవంత్



**హైదరాబాద్,ఏప్రిల్15(తెలుగు వెలుగు):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటన కు బయల్దేరనున్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర అధికారుల ప్రతినిధి బృందం సీఎం వెంట వెళ్లనున్నారు. ఏప్రిల్ 16 నుంచి 22 వరకు తెలంగాణ ప్రతినిధుల బృందం జపాన్ లో పర్యటించనుంది. టోక్యో, మౌంట్ ఫుజి, ఓసాకా, హీరోషిమా లో ముఖ్యమంత్రి బృందం పర్యటించనుంది. ఓసాకా వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ పెవిలియన్ ను ప్రారంభిస్తారు. ఈ పర్యటనలో భాగంగా ఆ దేశానికి చెందిన ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిక వేత్తలు, పలువురు ప్రతినిధులతో ముఖ్యమంత్రి బృందం సమావేశ మవుతుంది. రాష్ట్రంలో పెట్టు-బడులు, పారిశ్రామిక సాంకేతిక సహకారంపై ప్రధానంగా చర్చలు జరుపనున్నారు.

## పింక్‌బుక్‌లో బెదిరింపు నేతల పేర్లు

(మొదటి పేజీ తరువాయి)



ఊరుకునేదే లేదు. కాంగ్రెస్ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేదే లేదు. వాళ్ల తాతలు, ముత్తాతలు, జేజమ్మలు ఎవరు దిగొచ్చినా కూడా భయపడేవాళ్లెవరూ లేరు ఇక్కడ అని ఎమ్మెల్సీ కవిత తేల్చిచెప్పారు. మాట తప్పడం... మడమ తిప్పడమే కాంగ్రెస్ నైజం. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సంతకాలు పెట్టిన గ్యారెంటీ కార్డులను కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి పంచి ఓట్లేయించుకున్నారు. ఇప్పుడు గ్యారెంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తున్నది. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు- అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం కాంగ్రెస్ పార్టీ. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టు-కున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని కవిత విమర్శించారు. ప్రతీ ఇంటి నుంచి ఒకరు రజతోత్సవ సభకు రావాలి. తెలంగాణ గడ్డ మీద అగ్గిపెట్టించి రాష్ట్రాన్ని సాధించిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. నలిగిపోయిన ఆత్మగౌరవాన్ని రెపరెపలాడించింది బీఆర్ఎస్ పార్టీ. స్వతంత్ర దేశంలో లక్ష్యాన్ని చేరిన ఏకైక పోరాటం కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ఉద్యమం మాత్రం. వీరులు మాత్రమే లక్ష్యం చేరే వరకు పోరాటం చేస్తారు... అది కేసీఆర్‌తో మాత్రమే సాధ్యమైంది. ప్రజాస్వామ్య పంథాను నమ్ముకొని హింసాయుతంగా పోరాటం చేసి తెలంగాణ సాధించాము. త్యాగాలతో తెలంగాణ కోసం కేసీఆర్ మొదటి అడుగు వేశారు. కేంద్ర మంత్రి పదవిని సైతం గడ్డిపోచలా వదిలేసిన ఘనత కేసీఆర్‌ది. ఎవరో భిక్షపెడితేనో, ఎవరో దయదలచి ఇస్తే తెలంగాణ రాలేదు. కేసీఆర్ త్యాగం, కృషి, పోరాటపటిమ వల్ల తెలంగాణ సాధ్యమైంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తెలంగాణలో కటిక చీకటి వస్తుంది, నక్సలైట్ల రాజ్యం వస్తుందని అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత వెలుగు జిలుగుల తెలంగాణను తయారు చేసుకున్నాం. కోటి ఎకరాల మాగాణను తయారు చేసుకున్నాం. సాగు నీళ్ల పన్ను మాఫీ చేసిన వ్యక్తి కేసీఆర్. రైతు బంధు, రైతు బీమా వంటి అనేక కార్యక్రమాలను కేసీఆర్ చేపట్టారని వివరించారు. చివరి గింజ వరకు వడ్లు కొని కేసీఆర్ చరిత్ర సృష్టించారని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. గతంలో తెలంగాణ ఇస్తామని హామీ ఇచ్చి పదేళ్ల పాటు- అరిగోస పెట్టింది కాంగ్రెస్ పార్టీ. వందలాది మంది తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానాలకు కారణం అదే పార్టీ అని కవిత విమర్శించారు. ఏడాదిన్నర పాలనలోనే ఇంత వ్యతిరేకత మూటగట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి నోబుల్ ప్రైజ్ ఇవ్వాలని ఎద్దేవా చేశారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ





**జిన్నారం:** సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని సోలక్పల్లి శివానగర్ జిన్నారం కొడకంచి వావిలాల లక్ష్మీపతి గూడెం మాదారం మంత్రి గుంట గ్రామ ప్రజల దాదాపు 45 లక్షల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ కలాలి రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేయడం జరిగింది.కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉమ్మడి జిల్లా ఆరోగ్య మరియు సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారికి పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



జిన్నారం మండలం తాజా మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ గారు బాగానీ లింగం గారి కుమార్తెల పెళ్లికి పుస్తె మెట్టెలు అందజేయడం జరిగింది అలాగే గ్రామస్తులు పాల్గొనడం జరిగింది




పటాన్చెరు నియోజవర్గం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధి లో గౌరవనీయులు మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరిశరావు గారితో బాలగౌని రాములు గౌడ్ మరియు saicharan goud balagouni ఆధ్వర్యంలో ఎయిర్పాటు చేసిన చలివేంద్రం ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పటాన్చెరు నియోజకవర్గం ఇంచార్జి ఆదర్శ రెడ్డి, కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ గారు, BRS పార్టీ నాయకులు శ్రీకాంత్ గౌడ్ గారు, శ్రీధర్ చారీ గారు, బుచ్చిరెడ్డి గారు (పాక్స్ చైర్మన్ ),దేవేందర్ యాదవ్ గారు, రవీందర్ రెడ్డి గారు,శ్రీకాంత్ రెడ్డి గారు, కుమార్ యాదవ్ గారు, మధు గారు (పాక్స్ వైస్ చైర్మన్ ),దయాకర్ రెడ్డి గారు,బాబ్జి గారు ,శ్రీపాల్ రెడ్డి గారు, నాగరాజు గారు, మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు .



గుమ్మడిదల గ్రామ ప్రజలకు నమస్కారం...??గుమ్మడిదల మండలం ప్యారా నగర్ గ్రామ శివారులో ఏర్పాటు చేస్తున్న (MSW), డంపింగ్ యార్డ్ మాకొద్దు అంటూ వ్యతిరేక ఉత్తరాలు గుమ్మడిదల ప్రజలు తాసిల్దార్ కార్యాలయంలో ఇవ్వడం జరిగినది కావున ఈరోజు ఉత్తరాలు ఇవ్వలేని వారు రేపు కూడా అవకాశం ఉన్నది కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుమ్మడిదల గ్రామం ప్రజలను కోరుచున్నాము...?? ఇట్లు రైతు సంఘం మరియు గ్రామ JAC కమిటీ

# ప్యారా నగర్ నల్లవల్లి డంప్ యార్డ్‌కు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు



**గుమ్మడిదల:** రిలే నిరాహార దీక్షలో అనంతారం యాదవ సంఘం ప్రతినిధులు మన్నే మహేష్,వెంకటేష్,నర్సింగ్ రావు, ప్రవీణ్,సాయికుమార్,దుర్గయ్య, శ్రీనివాస్ యాదవ్ దీక్షలో పాల్గొన్నారు.గుమ్మడిదల మండల పరిధిలోని ప్యారా నగర్-నల్లవల్లి ప్రాంతాల్లో ప్రతిపాదిత డంప్ యార్డ్ నిర్మాణానికి వ్యతిరేకంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదివారంతో 70వ రోజుకు చేరుకున్నాయి. స్థానిక ప్రజలు, రైతులు, మహిళలు, యువత పెద్ద ఎత్తున ఈ దీక్షలలో పాల్గొంటూ తమ నిరసనను తెలిపుతున్నారు.నిరసన కార్యక్రమంలోచిమ్ముల గోవర్ధన్ రెడ్డి,కుమార్ గౌడ్, సదానంద రెడ్డి, మొగులయ్య, శ్రీనివాస్,మద్ది బాల్రెడ్డి,మోహన్ రెడ్డి, జె.బాల్ రెడ్డి,బిక్షపతి రెడ్డి,యాదిరెడ్డి, గోపాల్,సూర్యనారాయణ, యాదయ్య, రాజు, రామ్ రెడ్డి, పెంటయ్య,మండల జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక







**తెలుగు వెలుగు(ఏర్గట్ల మండల్.):** నిజామాబాద్ జిల్లాఈ రోజు ఏర్గట్ల పట్టణానికి చెందిన ఇద్దరు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులు, మాజీ పట్టణ TRS అధ్యక్షులు రాజారాం సహదేవ్, ఇబ్రైంపట్నం చిన్న భూమన్న గార్లు బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుట జరిగింది. వీరి ఇద్దరిని కాంగ్రెస్ కుటుంబంలోకి సునీల్ గారు కాంగ్రెస్ కండువా వేసి ఆహ్వానం పలికారు. రాజారాం సహదేవ్, ఇబ్రహీంపట్నం చిన్న భూమన్న గార్లు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని TRS పార్టీ అభివృద్ధికి తోడ్పడ్డామని, మా ప్రాంతములో ఎవరు పార్టీ జెండా పట్టనినాడు ఇక్కడ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు తీసుకవెళ్లి అధికారము లేని నాడు ప్రతిపక్షములో ఎవరు లేని నాడు పార్టీ కోసం సేవ చేసిన్నాము. ఇప్పుడు సీఎం రేవంతన్న ప్రజాపాలన బాగుంది ప్రజా సంక్షేమ పథకాలు పేద మధ్య తరగతి కుటుంబాలకు అందుతున్నాయని మాకు నచ్చి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని ఇప్పటి నుండి కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేస్తామని సీఎం రేవంతన్న నాయకత్వాన్ని బలపర్చే విధముగా యుంటామని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమములో టీపీసీసీ అధికార ప్రతినిధి బాస వేణు యాదవ్ , కమ్మర్పల్లి మార్కెట్ కమిటీ చెర్మెన్ పాలేపు నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ దేవారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రేండ్ల రాజారెడ్డి, ముస్కు మోహన్, బద్దం లింగారెడ్డి, ఓర్సు రాములు, పన్నాల నర్సారెడ్డి, దండేవోయిన సాయన్న, దండెవోయిన ఆశన్న, ఏనుగంటి నర్సయ్య, దండేవోయిన సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

# దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కొత్త ప్రభాకర్ రెడ్డి మాటల వెనుక కుట్ర కోణం ఉంది దీనిపై వెంటనే విచారణ జరిపించాలనీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ కంపెనీలు తెలంగాణ ప్రభుత్వాన్ని కూల్చడానికి సిద్ధంగా ఉన్నాయి, ఎమ్మెల్యేలను కొనడానికి ఎంత డబ్బు అయిన ఖర్చుపెట్టడానికి పారిశ్రామిక వేత్తలు మమల్ని కలుస్తున్నారు, తెలంగాణ ప్రభుత్వాన్ని ఎక్కువ కాలం నిలబడదు, త్వరలోనే కూల్చబోతున్నాం అని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అధికారం పోయిందన్న అహంకారంతో కల్వకుంట్ల కుటుంబానికి కడుపు మండుతుందని అన్నారు. ప్రజలతో ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూలగొట్టే నైతిక హక్కు, రాజ్యాంగాన్ని ఖుని చేసే హక్కు ఎక్కడిదని ఇది పూర్తిగా రాజ్యాంగ విరుధంగా మాట్లాడినా మాటలు అని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు చూసి ఓర్వలేక బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న కుట్ర అని అన్నారు. పదేళ్లు చేసిన అరాచక పాలనలో చేసిన పాపాలు గుర్తుకు లేవా, ఎక్కడపడితే అక్కడ అప్పులు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాశనం చేశారనీ అబద్దాల బ్రాండ్ అంబాసిడర్ గా కేటీఆర్, పూటకో అబద్ధం,మోసమే బిఆర్ఎస్ నైజం అని, అబ్దపు ప్రచారాలతో ప్రజలను గందరగోళంలోకి నెట్టే ప్రయత్నంలో నిమగ్నమయ్యారని ధ్వజమెత్తారు. అధికారం కోల్పోయిన క్షణం నుడి సీఎం రేవంత్ రెడ్డి ని బద్నామ్ చేసే పనులు, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి రోజుకో డైవెర్షన్ చేస్తున్నారు. ఎక్కడ తమ అక్రమాలు, అన్యాయాలు నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికి చూస్తున్నారనీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాటల వెనుక కుట్ర కోణం ఉంద నీ కేసీఆర్ ఫార్మ్ హౌస్ లో పడుకొని ఇవాళ ప్రజాప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ ని కూలదోయడానికి కుట్రలు చేస్తున్నార నీ దుయ్యబట్టారు. కేసీఆర్ ఆత్మ అయినటువంటి కొత్త ప్రభాకర్ రెడ్డి తో మాట్లాడించిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా అన్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే విచారణ జరిపించాల నీ సత్యం శ్రీరంగం అన్నారు.

# రైతులకు భూ సమస్యలు లేని తెలంగాణ రాష్ట్రం మే లక్ష్యంగా భూ భారతి పోర్టల్ చట్టం ఆవిష్కరణ..



తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "భూ భారతి పోర్టల్ "ఆవిష్కరణ లో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డి గారు పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా భూ భారతి పోర్టల్ గురించి నిర్మల గారు మాట్లాడుతు..భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు భూ భారతి పోర్టల్ నీ మన ప్రజా ప్రభుత్వం ప్రారంభించడం జరిగింది.గత ప్రభుత్వం అమలు చేసిన ధరణి పోర్టల్ వలన అనేక మంది రైతులు ఇబ్బంది కి గురయ్యారు.. రైతుల సమస్యల పరిష్కారం కోసం నేడు మనం భూ భారతి నీ ప్రారంభించుకున్నాం అని అన్నారు.అనేక మంది రైతులు తమ భూమిని నమ్ముకొని భూమి వల్ల ఇబ్బందులు పడుతుంటారు.. అలాంటి రైతులకి ఈ భూ భారతి పోర్టల్ ఒక వరం గా మారుతుంది అని అన్నారు.వివిధ రహిత భూ వివాదాలు అమలు చేయాలని మన ప్రభుత్వం లక్ష్యం..గత ప్రభుత్వం చేసిన విధ్వంసానికి భూ భారతి పోర్టల్ శాశ్వత పరిష్కారం.ప్రస్తుతానికి 4 మండలాల లో ప్రయోగాత్మకంగా అమలు చేయడం జరుగుతుంది. నంతరం ప్రతి జిల్లాలో ఒక మండలం చొప్పున ప్రయోగాత్మకంగా అమలు చేయడం జరుగుతుంది అని అన్నారు. పేద ప్రజల కోసం చేస్తున్న కృషి మరియు ఎంతో మంది రైతుల ఆశయాల కోసం భూ భారతి పోర్టల్ నీ ప్రారంభించిన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ రైతుల అందరి తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాను... **మీ..శ్రీమతి చింతల నిర్మల రెడ్డి గారు..తెలంగాణ రాష్ట్ర మహిళ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్..**

# ప్రతిపాదిత ప్యారా నగర్ డంపు యార్డ్ పై గుమ్మడిదల గ్రామస్తుల నిరసన







**గుమ్మడిదల :** గుమ్మడిదల గ్రామానికి సమీపంగా ప్రతిపాదిత ప్యారా నగర్ డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ అధికారులు తీసుకుంటున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని గ్రామస్థులు స్పష్టం చేశారు. ఈ మేరకు మండల తహసిల్దార్ కార్యాలయంలో గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో చేరి వినతిపత్రాలను సమర్పించారు. గ్రామానికి సమీపంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల పర్యావరణానికి, ప్రజారోగ్యానికి తీవ్ర ప్రమాదం వాటిల్లుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ పంట పొలాలు, పాడి పశువుల పెంపకం, మంచినీటి వనరులు ఉన్నాయి. ఇలాంటి ప్రాంతంలో జిహెచ్ఎంసి చెత్తను వేసే డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం పూర్తిగా అన్యాయం, ప్రజా వ్యతిరేకమూ చెత్తతో వచ్చే వాసన, దుష్ప్రభావాల వల్ల ఇక్కడ నివాసముండడం అసాధ్యమవుతుంది. ఇది ఆరోగ్య సమస్యలకూ, నీటి కాలుష్యానికీ దారితీయవచ్చు అన్నారు.ఇది కేవలం మాకు కాదు, రాబోయే తరాల భవిష్యత్తుకూ ప్రమాదం. గ్రామస్థుల అభిప్రాయాలను తీసుకోకుండా, ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం దారుణం. గ్రామ ప్రజలంతా ఏకతాటిపై నిలబడి ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నాం. అవసరమైతే శాంతియుతంగా ఉద్యమం చేస్తాం, కానీ మా ప్రాంతాన్ని నాశనం చేయడానికి మేం ఊరుకోము అని గోవర్ధన్ రెడ్డి గళమెత్తారు.ఈ విషయంలో ప్రభుత్వ అధికారులు స్పందించి, ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని, ప్రస్తుత ప్రతిపాదనను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. డి.ఎస్.పి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. తాసిల్దార్ పరమేశం వారి బృందం ప్రజలనుంచి వచ్చిన అభ్యంతర పత్రాలను స్వీకరించారు. మంగళవారం రోజున 3026 డంప్ యాడికి వ్యతిరేకంగా అభ్యంతర పత్రాలను తాసిల్దార్ కార్యాలయంలో గుమ్మడిదల గ్రామ ప్రజలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ జైపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, గ్రామ ప్రముఖులు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# కమ్మెటలో ఘనంగా ఎల్లమ్మ బోనాలు





**తెలుగు వెలుగు ఏప్రిల్ 15 చేవెళ్ల :** చేవెళ్ల మండలం కమ్మెట గ్రామంలో గౌడ సంఘం నాయకులు గ్రామ పెద్దలు గ్రామస్తులు అందరూ కలిసి గ్రామంలోని ఎల్లమ్మ తల్లికి బోనాల పండుగ చేశారు ఎల్లమ్మకు పోతురాజుల ఊరేగింపులతో గ్రామ ప్రజలకు కోలాహలంగా గ్రామంలో నుండి ఎల్లమ్మ గుడి వరకు ఊరేగింపు గ్రామ ప్రజలందరూ కలిసి ఎల్లమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనంతో నైవేద్యం చేసి ఎల్లమ్మకు సమర్పించినారు ఇట్టి కార్యక్రమం గ్రామ ప్రజలు యువకులు , పెద్దలు ఊరు ప్రజలంతా పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు తర్వాత అన్నదాన కార్యక్రమంలో వచ్చిన భక్తులందరూ అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి దగ్గర తమ కోరుకున్న కోరికలు నెరవేరాలని ఎల్లమ్మ తల్లిని వేడుకున్నారుకమ్మెట గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుకా ఎల్లమ్మ బోనాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు, గ్రామపెద్దలు, యువకులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడమైనది

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలుస్తామన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి...

- రాజ్యాంగాన్ని అవమానించిన ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి అనర్హుడు...
- కేసు నమోదు చేయాలని ఏసిపికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోయాలని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కూకట్పల్లి కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూకట్ పల్లి ఏసిపికి ఫిర్యాదు చేశారు. కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాదు ప్రతాపరెడ్డి తదితరులతో పాటు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు. అనంతరం షిరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు, ప్రజల చేత రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని కూలదోసే కుట్రకు పాల్పడినందుకు దుబ్బాక ఎమ్మెల్యే కోత ప్రభాకర్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం జరిగిన నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద పలువురు వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ డీలర్లు తనను సంప్రదించి, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పార అని అన్నారు. ఈ చర్య ద్వారా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోసి, తమ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న ఉద్దేశం బి ఆర్ ఎస్ పార్టీకి ఉన్నదని పేర్కొన్నారు.తాము భావిస్తున్న దాని ప్రకారం ఈ ప్రకటనలు ఒక సీనియర్ ప్రజా ప్రతినిధి చేయడం ప్రజాస్వామ్యానికి శత్రుత్వంగా భావించా లన్నారు. ఇలాంటి ప్రకటనలు అవినీతిపరమైన నల్లధనం మాఫియా మనీ లాండరింగ్ మాఫియా వలయాల ప్రమేయాన్ని సూచిస్తున్నాయని, ఇది రాష్ట్రంలో చట్టబద్ధమైన పరిపాలనకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తో పాటు ఆయన్ను కలిసిన పేరులేని వ్యాపారులు, రియల్టర్లు మీద కూడా కేసులు నమోదు చేయాలని, నల్లధనం మాఫియా, మనీ లాండరింగ్ ద్వారా ప్రోత్సహించబడుతున్న ఈ కుట్రపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే పదవిలో ఉంటూ రాజ్యాంగాన్ని అవమానించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై త్వరలోనే స్పీకర్, గవర్నర్ లకు ఫిర్యాదు చేస్తామని శేరి సతీష్ రెడ్డి తెలిపారు. ఫిర్యాదు చేసిన వారిలో కాంగ్రెస్ నాయకులు మేకల మైకల్, కొండల్ రెడ్డి, విట్టల్ రెడ్డి, సాయి రెడ్డి, దేవ సహాయం, అక్బరుద్దీన్, రాజు ముదిరాజ్, కొమ్ము బాబు, గిరి నాయుడు, ఉన్నారు.

# ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ యువనాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్



**పటాన్చెరు:** వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేయాలని పటాన్చెరువు పట్టణ మరియు మండల ముఖ్య కార్యకర్తల సమావేశంబీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) గారి ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో జరగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పటాన్చెరులో పార్టీ శ్రేణులు సమీకృతంగా కృషి చేస్తున్నారు.ఈ నేపథ్యంలో, పటాన్చెరు పట్టణ మరియు మండల పరిధిలోని బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం ముత్తంగి గ్రామంలోని PSR ఫంక్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలనను ఖండిస్తూ ఈ సభకు భారీ జనసమావేశాన్ని సమీకరించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు.సమావేశానికి పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా హాజరయ్యారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ జడ్పిటిసి గడిల శ్రీకాంత్ గౌడ్, బాల్ రెడ్డి, తొంట అంజయ్య యాదవ్, శ్రీధర్ చారి, మిరాజ్ ఖాన్, ఐలాపూర్ మాణిక్ యాదవ్, సత్యనారాయణ, కొండల్, టెలికం చందు, వేద శ్రీను, శ్యామ్, జయశ్రీ, పద్మ, అజ్మీర్ బేగం తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేసీఆర్ గారి నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని, వరంగల్ సభ తెలంగాణ ప్రజానీకానికి పునః ఆశాభాస్పదమైన సందేశాన్ని అందించనున్నదని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుండి నాయకులు, కార్యకర్తలు పూర్తి స్థాయిలో పాల్గొనాలని, ప్రతి గ్రామంలో పార్టీ జెండాలు ఎగురవేసి ఉత్సాహంగా బయలుదేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పటాన్చెరు నియోజకవర్గానికి చెందిన మాజీ జడ్పిటిసిలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, ఇతర బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# విజ్ఞాన బండాగారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్





ప్రాథమిక పాఠశాల మన్మర్రిలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134 జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ మరియు స్థానిక అంబేద్కర్ సంఘ నాయకులు సురేష్, అర్జునయ్య, వెంకటేష్,పాఠశాల లైబ్రరీకి అంబేద్కర్ గారి జీవిత చరిత్ర పుస్తకాలను వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనురాధ,ఉపాధ్యాయులు వెంకటమ్మ,మర్పల్లి అశోక్ మరియు అంబేద్కర్ సంఘం నాయకులు అర్జునయ్య, వెంకటేష్,ఆంజనేయులు,రాజ లింగం మాట్లాడుతూప్రపంచ మేధావి,విశ్వ రత్న,ఆధునిక భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు దేశ ప్రజల హక్కుల కోసం, అణిచివేతకు గురైన అణగారిన బహుజన వర్గాల చైతన్యం కోసం తన జీవితాన్ని ధారపోసారని,తాను అనుభవించిన వివక్షత మరెవరు అనుభవించకూడదని రాత్రింబవళ్ళు కష్టపడి చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించి,మన దేశ పరిస్థితులకు అనుకూలమైనటువంటి ఆధునిక భారత రాజ్యాంగాన్ని రూపొందించాలని,యావత్ ప్రపంచం మొత్తం అంబేద్కర్ గారిని కీర్తించే విధంగా తన రచనల ద్వారా,ఉద్యమ త్యాగాల ద్వారా సమసమాజ నిర్మాణానికి చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకమని, విద్యార్థులకు,యువతకు, మహిళలకు,సబ్బండ ప్రజానీకానికి అంబేద్కర్ రూపొందించిన చట్టాలు రక్షణ కవచాలుగా ఉన్నాయని అంబేద్కర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని యువత, విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,అంబేద్కర్ సంఘం నాయకులు బి రామచంద్రయ్య,నిరంజన్, కె రామచంద్రయ్య, అంగన్వాడి టీచర్ సుగుణమ్మ,ఆయా చైతన్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎంపీ దగ్గుబాటి,ఎమ్మెల్యే నల్లమిల్లి





**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా ఉన్నప్పటికీ అనపర్తి నియోజకవర్గంలో తొమ్మిది నెలల్లో 90 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయగా దానిలో రూ.50 కోట్లు నరేగా నిధుల నుండే రావడం జరిగిందని ఇవి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం అనపర్తి రైల్వే స్టేషన్లో అమృత్ పథకం ద్వారా రూ .30 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పరిశీలించారు.అదే విధంగా అనపర్తి ఎస్సీ పేటలో 50 లక్షల రూపాయలతో మల్టీ పర్పస్ హాల్ పనులకు ఎంపీ,ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనపర్తి మండలం లక్ష్మీ నరసాపురంలో సిసి రోడ్లను ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. తదనంతరం లక్ష్మీ నరసపురం రైల్వే గేట్ వద్ద స్థలాన్ని పరిశీలించారు. మండలం కొమరిపాలెం రైతు సేవ కేంద్రంలో ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం అనపర్తి కళ్యాణ మండపంలో అనపర్తి నియోజకవర్గం బిజెపి క్రియాశీల సభ్యత్వాలు, భవిష్యత్తు కార్యాచరణ పై నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, జిల్లా బిజెపి నాగేంద్ర పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), ఎమ్మెస్సార్ కే రాజు,నియోజకవర్గ బిజెపి నేతలు, పార్టీ క్రియాశీల సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో అగ్నిమాపక వారోత్సవాలు

**మంథని:ఏప్రిల్ 15:** అగ్నిమాపక వారోత్సవాలలో రెండవ రోజు సందర్భంగా మంగళవారం రోజున ఆర్ టిసి బస్ డిపో నందు మంథని అగ్నిమాపక అధికారి శివ శంకర వర ప్రసాద్ ఆధ్వర్యంలో మేనేజర్ సిబ్బందికి అగ్ని ప్రమాధాలు జరిగినపుడు ఎలా నివారణ చేయాలో,ఆర్ టి సి బస్సు లో ప్రయాణం చేసేటపుడు ఏదైనా ప్రమాదం సంబవించినప్పుడు సిపిఆ ర్ ఎలా చేయాలో డ్రైవర్స్ కి, కండక్టర్ లకు అవగాహన కల్పించడం జరిగింది.అదే విధంగా బస్టాండ్ లో ప్రయాణికులకు అగ్నిమాపక నివారణ కరపత్రాలు పంచుకుంటూ నివారణ పై అవగాహన కార్యక్రమం చేపట్టారు.ఇట్టి కార్యక్రమంలో సిబ్బంది లీడింగ్ ఫైర్ మన్ మేడ దేవేందర్, ఫైర్ మన్ నరేందర్,రఘు, డ్రైవర్ రమేష్,నాగరాజు పాల్గొనటం జరిగింది..



# రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడిని పరామర్శించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** రోడ్డు ప్రమాదంలో గాయాల పాలైన మహబూబ్ నగర్ పాలకొండ ప్రాంతానికి చెందిన శివ (23) ఇటీవల మహబూబ్నగర్ లో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. దీంతో చికిత్స నిమిత్తం జగద్గిరిగుట్టలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వారి కుటుంబ సభ్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మంగళవారం ఆస్పత్రికి వెళ్లి బాధితుడు శివను ఆసుపత్రిలో పరామర్శించారు. ఆసుపత్రి డాక్టర్లతో మాట్లాడి శివ కు వైద్య సేవలు అందించాలని త్వరగా కోలుకునే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే శివ తల్లి సోదరులను కలిసి వారికి ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఊట్ల చంద్రారెడ్డి, మహబూబ్నగర్ జిల్లాకు చెందిన కార్పొరేటర్లు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# అనారోగ్యంతో మహబూబ్ నగర్ వాసి మృతి...

## - కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి :** మహబూబ్నగర్ నియోజక వర్గానికి చెందిన కురుమ సాయికుమార్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని శ్రీనివాస్ నగర్ లో నివాసముంటున్న మృతుడి భార్య వసంత దేవి వారి కుటుంబ సభ్యులను మంగళవారం మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ పరామర్శించారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని శ్రీనివాస్ గౌడ్ భరోసా ఇచ్చారు.

# ఇగ్నైట్, అవంతిక ఆధ్వర్యంలో మియాపూర్ రన్నర్స్ కోసం టీషర్ట్ మెడల్ ఆవిష్కరణ



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఇగ్నైట్ విద్యాసంస్థల సైన్స్ ల్యాబ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగ బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ మియాపూర్ రన్నర్స్ కోసం టీషర్ట్ మెడల్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డీసీపీ సురేష్ మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరికి శారీరక దారుఢ్యంతో కూడిన మానసిక వికాసం ఎంతో అవసరం అని అన్నారు. దాని కోసం ఇగ్నైట్ , అవంతిక యాజమాన్యాలు ఏప్రిల్ 20 వ తేదీన చేపట్టిన మియాపూర్ రన్ ను విజయవంతం చేయాలని అభ్యర్థించారు. కేపీహెచ్ బి ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తో పాటు ఇగ్నైట్ చైర్మన్ రమేష్ ,అవంతిక కంస్ట్రక్షన్స్ శ్రీనివాసరెడ్డి, తెలంగాణ రన్నర్స్ తరుపున జగన్మోహన్ రెడ్డి , నరేష్, ఆ సంస్థలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్‌ను సన్మానించిన మైనారిటీ నాయకులు సిటిజన్ ప్యాలెస్ అధినేత

**తెలుగు వెలుగు ఏప్రిల్ 15:** ఇంతియాజ్, నూతనంగా ఏర్పడిన శంకరపల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గంలో డైరెక్టర్ గా నియమితులైన సర్తజ్ ను సన్మానించిన శంకర్పల్లి మున్సిపల్ మైనార్టీ నాయకులు ఇంతియాజ్, గోపాల్ రెడ్డి, జొన్నాడ శ్రీనివాస్ గౌడ్, తదితరులు





## ఫ్లిప్ కార్ట్ భాగస్వామ్యంతో ఏఐ-ఆధారిత ల్యాప్‌టాప్ విడుదల

**హైదరాబాద్, ఏప్రిల్ 15 :** భారత్ లో తన ఏఐ-ఆధారిత ఎక్స్‌పర్ట్‌బుక్ పి-సిరీస్ ల్యాప్‌టాప్‌లను ఫ్లిప్ కార్ట్ భాగస్వామ్యంతో విడుదల చేస్తున్నట్లు అసూస్ ఏపీఏసీ కమర్షియల్ పీసీ బిజినెస్ అధిపతి, వైస్ ప్రెసిడెంట్ మిస్టర్ రెక్స్ లీ మా మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ల్యాప్‌టాప్ లు అధిక పనితీరు, అధిక మన్నిక, గొప్ప బ్యాటరీ బ్యాకప్, ఎంటర్‌ప్రైజ్-గ్రేడ్ భద్రత, సర్వీస్ మద్దతుతో నడిచే వ్యాపార నిపుణుల కోసం రూపొందించ బడ్డాయన్నారు. ఫ్లిప్‌కార్ట్ సీనియర్ డైరెక్టర్ సుజిత్ అగాషే మాట్లాడుతూ ఈ ల్యాప్‌టాప్ ఫ్లిప్‌కార్ట్, ఫ్లిప్‌కార్ట్ మినిట్స్‌లో అందుబాటులో ఉంటుందన్నారు. ఫ్లిప్‌కార్ట్ ప్రతినిధులు ఆదిత్య మన్పురియా, సుజిత్ అగాషే, ఆసుస్ ప్రతినిధులు దినేష్ శర్మ, రెక్స్ లీ, ఎరిక్ ఔ, ఇంటెల్ ప్రతినిధులు రాహుల్ మల్హోత్రా, కరణ్ బావా పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**కోరుట్ల ఏప్రిల్ 15:** రేగుంట అంబేద్కర్ యూత్ అధ్యక్షులు మాట్ల విజయ్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామంలో ఊరేగింపు నిర్వహి ంచి అం బేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూ ల మాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యూత్ అంబేద్కర్ సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ సర్వీస్ అద్భుతం

**- పోగొట్టుకున్న ఫోన్లను, చోరికి గురైన ఫోన్లను బాధితులకు అప్పగించిన కాటారం ఎస్ఐ మ్యాక అభినయ్**



**కాటారం :** మండలంలోని పలు గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన పలువురు వ్యక్తులు అనుకోకుండా పోగొట్టుకున్న, చోరీకి గురైన ఆరు సెల్ ఫోన్లను పోలీసులు రికవరీ చేసి బాధితులకు మంగళవారం అందజేశారు. సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్ ద్వారా సెల్ఫోన్లను రికవరీ చేసి అందిం చినట్లు ఎస్సై మ్యాక అభినవ్ తెలిపారు. హన్మకొండ జిల్లా అక్కంపేట గ్రామానికి చెందిన చెల్పూరు శర్మ, మహాముత్తారం, మండలం యామన్పల్లి, గ్రామానికి చెందిన బౌతు గణేష్, కాటారం మండలంలోని గారెపల్లి, కొత్తపల్లి, నస్తూరుపల్లి, గ్రామాలకు చెందిన కీసర నారాయణ, ఆత్కూరి వెంకటస్వామి, హట్కర్ ధూంసింగ్, లెంకల మహేష్ కు చెందిన పలు కంపెనీల సెల్ ఫోన్లను రికవరీ చేసి వారికి అందించినట్లు ఎస్సై వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై-2 శ్రీనివాస్, పోలీస్ కానిస్టేబుల్స్ స్వాతి, గణేష్‌లు ఉన్నారు.

## రామగుండం ఎమ్మార్వో కుమారస్వామి బదిలీ



**రామగుండం:** మంథని తాసిల్దారుగా రామగుండం తాసిల్దార్ కుమారస్వామి ని బదిలీ చేస్తూ మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో తాసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న రాజయ్యను పెద్ద పెల్లికి బదిలీ చేయగా, పెద్ద పెల్లి తాసిల్దార్ రాజ్ కుమార్ ను మంథని కి కలెక్టర్ బదిలీ చేశారు. కాని విధుల్లో రాజ్ కుమార్ చేరకపోవడంతో మంథని నయాప్ తాసిల్దార్ గా గిరికి ఇంచార్జి బాధ్యతలు అప్పగించారు. దీంతో మంథనిలో తాసిల్దారు లేక రైతులకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఎట్టకేలకు జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కుమారస్వామిని నియమించడంతో రైతుల బాధలు తీరనున్నాయి.

# ప్రజాస్వామ్య రక్షణే కాంగ్రెస్ లక్ష్యం

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- కొత్తూరు మండలంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు
- అడుగడుగునా ఎమ్మెల్యే శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, శ్యాం సుందర్ రెడ్డిలకు తదితరులకు నీరాజనాలు
- సిద్దాపూర్, వై.యం తండా, ఎస్బి పల్లి, కొడిచర్ల గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్









**షాద్ నగర్ :** రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా షాద్ నియోజకవర్గ పరిధిలోని కొత్తూరు మండలం సిద్దాపూర్, వై.యం తండా, ఎస్బి పల్లి, కొడిచర్ల గ్రామాల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాద యాత్రలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, సీనియర్ నేత మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, కార్యక్రమం ఇన్చార్జి జైపాల్ పాల్గొని ఆయా గ్రామాల్లో ర్యాలీ పాదయాత్రలు నిర్వహించారు. ఆయా గ్రామాలకు పాదయాత్రగా చేరుకున్నారు. అనంతరం అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయా గ్రామాల అభివృద్ధిపై సమీక్షిస్తూ ప్రజలను కలుసుకొని ఎమ్మెల్యే శంకర్ తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ%ొ% మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెడ్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లను, సన్న బియ్యం, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, గ్యాస్ పై సబ్సిడీ, సీఎం రిలీఫ్ ఫండ్, ఆరోగ్యశ్రీ ఇస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలను ప్రజలకు దశలవారీగా ఒక్కొక్కటి హామీలు నెరవేరుస్తూ వస్తున్నామని ఆయా కార్యక్రమాల్లో చెప్పారు. కొత్తూరు మండలంలోని సిద్దాపూర్, వైఎం తండా, ఎస్బి పల్లి, కొడిచర్ల, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన, జై బాబు, జై భీమ్, జై సంవిధాన్, కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మరియు ఈ కార్యక్రమానికి ఇన్చార్జిగా వచ్చిన జైపాల్, ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల అధ్యక్షులు మరియు మహిళా సంఘాల నాయకురాలు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆర్‌జికెలో బాబా సాహెబ్‌కు జెజెలు

- కాలనిలో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ కు అంబేత్కర్ స్ఫూర్తి భవన్ పేరు పెట్టాలి
- మాల సంఘం డిమైండు
- మా మహిళా హక్కులకు ఎవరైనా అడ్డు ఉంటే?: ఈగ శ్వేత



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,ఏప్రిల్ 15:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దమ్మాయిగూడ పురపాలక సంఘం పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీ మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజీవ్ గృహకల్ప కాలనీలోని చైతన్య భూమి ప్రాంగణంలో భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్!!భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 134వ జయంతి పండుగ ను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బాబా సహేబ్ వారసులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని అంబేద్కర్ కు పూలమాలు వేసి అంబేద్కర్ విజన్ ఏమిటి అది తెలుసుకున్న రోజే బాబాసాహెబ్ కు పూల మాల వేయడానికి గల కారణం తెలుస్తుంది అన్నారు, ఈ సందర్భంగా అతిధులు మాట్లాడుతూవెలుతురు కు దూరంగా చీకటిలో ఉన్న వారు రిజర్వేషన్ల ద్వారా కొంతమంది మాత్రమే వృద్ధి లోకి వచ్చారని, మిగిత 75% శాతం కూడ వెలుగులోకి రావాలి అని అన్నారు, అంటే చదువు మాత్రమే ప్రధానం అన్నారు,అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే సమాజం లో అన్ని కులా, మతా,వర్గాల ప్రజలు కలిసి మెలిసి జీవిస్తున్నరానిఅంబేద్కర్ ఏదో ఒక కులానికో, మతానికో చెందిన వ్యక్తి కాదని,అంబేద్కర్ అంటేనే మనవత్వం,సమాన భావం అని, అంటేడ్కర్ ఒక జ్ఞాన సంపన్నుడని, అంబేద్కర్ స్ఫూర్తితో మనం అందరం ఐఖ్య రాజ్య సమితి నిర్దేశినట్టుగా ఏప్రిల్ 14 ను జ్ఞాన దినోత్సవం జరుపుకోవాలి అంటే జ్ఞానం ఉంటే సరిపోదు అది ఆచరణలో ఉండాలి అన్నారు. అనంతరం మహనీయుల సెంటర్ వద్ద డా. బి ఆర్ అంబేద్కర్, బాబు జాగ్జీవన్ రావ్ విగ్రహాలకు గజమాలతో స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ, నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పా రామారావు, ముప్పు శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ లు భుక్యా నాను నాయక్, మంగళపురి వెంకటేష్, మాజీ ఎంపిటిసి కొత్త శ్రీనివాస్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు కొత్త భాస్కర్ గౌడ్, దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎనుగు సంజీవ రెడ్డి, కీసర గుట్ట ఆలయ పాలక మండలి సభ్యులు దుర్గం ప్రసాద్ గౌడ్,బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ముదిరాజ్, దమ్మాయిగూడ మున్సిపల్ ఉపాధక్షరాలు గుజ్జుక నర్మదా పరుశురాంకుటుంబ సభ్యులు, మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్కుటుంబ సభ్యులు, ప్రధాన కార్యదర్శి సానాది సాయిబాబ కుటుంబం సభ్యులు, కోశాధికారి చెన్నయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, పెద్దలు అబ్బులు, సలహా దారుడు యాట రాజు, కృష్ణ రావు, ఉపేందర్ గౌడ్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు ప్రజా డాక్టర్ గొల్లూరి రాజు, ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి అందరం ఒక్కటే అని చెప్పే వి. సురేష్, మాల సంఘం మాజీ అధ్యక్షురాలు,బి ఎస్ పి నాయకురాలు పాడుగుల రూపా చంద్రమౌళి, మహేందర్ , రాధకృష్ణ, గౌతం, తరుణ్ కుటుంబ సభ్యులు, దుబాయ్ రాజు, అప్పారావు, గ్యాస్ వెంకటేష్, మనోహర్, మనోజ్,కార్ల వెంకటేశ్వర రావు,డాక్టర్,,గుజ్జుక రాజు, కె వి రావు, నామాడి రాజు, గాలి సురేష్, గాలి శ్రీనివాస్, సానాది రేఖ, శ్రీనివాస్, జయమయ్య, బాలస్వామి, కొక్కుల బిక్షపతి కుటుంబ సభ్యులు,బండి చంద్రమౌళి, మేము ఏమి చేయగలం అని నిరంతరం ఆలోచన చేసే పెద్దలు బాల స్వామి,ఉపేందర్వివిధ కుల సంగాల పెద్దలు, మహిళలు, కాలనీ ప్రజలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని బాబా సాహెబ్ గారి 134 వ జయంతి కార్యక్రమలో పాల్గొని విజయ వంతం చేసి జ్ఞానాన్ని తీసుకొని పోయినందుకు మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు మోత రాజేంద్ర ప్రసాద్ ధన్యవాదలు తెలిపారు.

# రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులైన లబ్ధిదారులకు వేగంగా సేవలందించాలి

- లబ్ధిదారులకు ఎలాంటి ఆటంకం ఇబ్బందులు లేకుండా రుణ సదుపాయం కల్పించాలి
- దివ్యాంగులకు ఐదు శాతం కల్పించాలి
- రుణాలు లబ్ధిదారులకు అందించడంలో బ్యాంకర్లు సహకరించాలి
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓఆర్ఎస్ తదితర మందులను సిద్ధంగా ఉంచుకోవాలి
- వేసవి నేపథ్యంలో ప్రజలకు త్రాగునీరు సరఫరాలో ఆటంకం కలగకుండా చూసుకోవాలి
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**మహబూబాబాద్ జిల్లా ఏప్రిల్ 15 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అని నిరుద్యోగులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ తదితర యువకులకు ఉపాధి కల్పన నిమిత్తం ఈ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని, ప్రభుత్వ సూచించిన లక్ష్యాల ప్రకారం లబ్ధిదారులకు ఎలాంటి ఆటంకం ఇబ్బందులు లేకుండా రుణ సదుపాయం కల్పించాలని కలెక్టర్ కోరారు. మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోనీ బ్యాంకర్స్ ,సంబంధిత అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులైన లబ్ధిదారులకు లక్ష్యాల ప్రకారం రుణాలు అందించాలని సూచించారు. దివ్యాంగులకు ఐదు శాతం అవకాశం కల్పించాలని, ప్రభుత్వం ఒక మంచి సదుద్దేశంతో యువత స్వయం ఆర్థిక అభివృద్ధి చెందడం కోసం ఈ పథకం ప్రవేశపెట్టిందని వారికి కావలసిన సౌకర్యాలను అందించాలని తెలిపారు. రుణాలు అందించడంలో బ్యాంకర్లు లబ్ధిదారులకు సహకరించాలన్నారు. వేసవి నేపథ్యంలో జిల్లాలోని (1320), హ్యాబిటేషన్స్, మున్సిపల్ పరిధిలలో ప్రజలకు త్రాగునీరు అందించుటలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రకారం పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, మున్సిపల్ తదితర శాఖల సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేయాలన్నారు.ఇప్పటికే సూచించిన యాక్షన్ ప్లాన్ ప్రకారం త్రాగునీరు ఇబ్బందులు ఉన్నచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్థానిక సోర్సులను సమకూర్చుకోవాలన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, బిసి ఎస్సి ఎస్టి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు నరసింహస్వామి, శ్రీనివాసరావు, దేశీ రామ్, శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి, డిపిఓ హరిప్రసాద్, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, డివిహెచ్ఓ కిరణ్ కుమార్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డిడి సురేష్ గ్రౌండ్ వాటర్, మిషన్ భగీరథ ఈఈ కృష్ణారెడ్డి, డిపిఓ విజయనిర్మల, జిల్లాలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మండల పంచాయతీ విస్తరణ అధికారులు, ఏపిఏంలు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక

తెలుగు-వెలుగు

# మామిడి పంటలు,ఇతర పంటలు దెబ్బతిన్న ప్రతి రైతునూ ఆదుకోవాలి

● ప్రభుత్వాన్ని కోరిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ఏప్రిల్ 15:-** అకాల వర్షాలతో, ఈదురు గాలులతో రాయచోటి నియోజక వర్గ వ్యాప్తంగా మామిడి, ఇతర పంటలు దెబ్బతిన్న ప్రతి రైతునూ ఆదుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం సాయంత్రం వీచిన ఈదురు గాలులు,వండగండ్ల వర్షం ధాటికి రాయచోటి నియోజక వర్గ వ్యాప్తంగా పలు చోట్ల మామిడి పంట దెబ్బతినిందని, ముఖ్యంగా రామాపురం మండలం రాచపల్లె గ్రామంలో సుమారు 600 ఏకరాలలోనూ, లక్కిరెడ్డిపల్లె మండలం కుర్నూతల, మరియు పందిల్లపల్లె గ్రామాలలో సుమారు 500 ఎకరాలలో మామిడి పంట నేల రాలిందన్నారు. పంట చేతికొచ్చే సమయంలో మామిడి పంట నేల రాలడంతో పాటు చెట్లు కూడా దెబ్బతిని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లడం దురదృష్టకరం,బాధాకరమన్నారు. కొన్నిచోట్ల ఇళ్లు దెబ్బతిని కూలాయన్నారు.వాటికి నష్ట పరిహారం చెల్లించాలని ఆయన కోరారు.

# రెండవ రోజుకి చేరిన అగ్నిమాపక వారోత్సవాలు



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 15:-** సోమవారం నుండి ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు మంగళవారం రెండవ రోజుకి చేరుకున్నాయి. ఈ సందర్భంగా రెండవ రోజు స్థానిక శివాలయం సెంటర్, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర వాటర్ డెమో ద్వారా ప్రొద్దుటూరు అగ్నిమాపక అధికారి రఘునాథ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షార్ట్ బ్రాంచ్, లాంగ్ బ్రాంచ్, ఆక్రాన్ నాజిల్, ట్రిపుల్ పర్పస్ నాజిల్, డిఫ్యూజర్ బ్రాంచ్, రివాల్వింగ్ బ్రాంచ్, ఫోమ్ బ్రాంచ్ తదితర వాటితో వాటర్ డెమో నిర్వహించి, ప్రజలకు వాటి పనితీరును గురించి వివరించారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

# కొనిరెడ్డి రామచంద్ర రెడ్డి కాంప్లెక్స్‌కు చెందిన రూములు తొలగించాలి



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 15:** మైదుకూరు రోడ్డు విస్తరణలో భాగంగా కొనిరెడ్డి రామచంద్ర రెడ్డి కాంప్లెక్స్ కు చెందిన రూములు తొలగించాలని మండల జడ్పీటీసీ మెంబర్,కడప జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ జేష్టాది శారదా, ఎంపీపీ శేఖర్ యాదవ్, ప్రొద్దుటూరు పట్టణ మునిసిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి కోరారు. మంగళవారం వారు ఈ విషయమై తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ను కలిసి ఈ విషయమై వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని కొత్తపల్లె పంచాయితీ పరిధిలోని మైదుకూరు రోడ్డు విస్తరణ పనులలో భాగంగా ఆర్టీసీ కొత్త బస్టాండ్ వద్ద ఉన్నటువంటి కొనిరెడ్డి రామచంద్ర రెడ్డి కాంప్లెక్స్ కు చెందిన రూములను డెమాలిష్ చేయకుండా లక్షల రూపాయలు డబ్బులు వసూలు చేసినట్లు ప్రజల నుండి తమకు ఫిర్యాదులు అందాయని వివరించారు. ఈ విషయమై తహసీల్దార్ ని కలిసి ఫిర్యాదు పత్రం అందచేసి సంబంధిత అంశం పై పూర్తి విచారణ జరిపి తగు చర్యలను చేపట్టాలని కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు పాతకోట మునివంశీధర్ రెడ్డి, కల్లూరు నాగేంద్ర రెడ్డి, గోటూరు వెంకటేష్, పలువురు వైయస్ఆర్సీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు అభివృద్ధి విషయమై మంత్రులను కలిసిన ఎమ్మెల్యే వరద



**ప్రొద్దుటూరు ఏప్రిల్ 15:-** ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి మంగళవారం ప్రొద్దుటూరు అభివృద్ధి విషయమై మంత్రులను కలిసి చర్చించారు విజయవాడ సచివాలయంలో రవాణా శాఖ మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డిని మరియు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి అభివృద్ధి పనులు గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి, కడప జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీనివాసుల రెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఈ. వి. సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ముక్తియార్, పరిశీలకుడు ప్రసాద్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, తలారి పుల్లయ్య, జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ రామకోటి రెడ్డి, టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, బద్వేలు రవి, చంద్రా తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్సీ పై చేసిన మొదటి సంతకం హామీ ఏమైంది

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 15:-** రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికలలో నిరుద్యోగభ్యర్థులకు అధికారంలోకి రాగానే డీఎస్సీ పై మొదటి సంతకం చేస్తామని నోటిఫికేషన్ వదిలి నియామక ప్రక్రియలు చేపడతామని హామీ ఇచ్చి నేటికీ ఎనిమిది నెలలు అవుతున్నా ఆ హామీ ఏమైందని డివైఎఫ్ఐ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మేరీ కుమార్ విశ్వనాథ్ లు తెలిపారు. మంగళవారం ప్రొద్దుటూరు డివైఎఫ్ఐ కార్యాలయం నందు సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీఎస్సీ నోటిఫికేషన్ కోసం రాష్ట్రంలో నిరుద్యోగ అభ్యర్థులు ఏడు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారు అన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో డిఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేస్తే ఈ ప్రభుత్వం అయిన డిఎస్సీ కి నోటిఫికేషన్ ఇస్తుందే మోనని ఆశపడితే అది ఆవిరిగిగా మిగిలిపోయింది అన్నారు. అధికారంలోకి రాగానే డీఎస్సీ పై మొదటి సంతకం చేసి నియామకాలు చేపడతామని హామీ ఇచ్చి గడిచిన ఎనిమిది నెలల్లో ఇంతవరకు ఇదిగో డీఎస్సీ అదిగో డిఎస్సి అని చెప్పేసి నిరుద్యోగుల్ని వూరిస్తున్నారు తప్ప నోటిఫికేషన్ ఇవ్వడంలేదని అన్నారు. మొదటి సంతకం చేసిన డీఎస్సీపై ఇంతవరకు ఎందుకు నోటిఫికేషన్ ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ప్రశ్నించారు. ఒకవైపు విద్యాశాఖ మంత్రి గారు నెక్స్ట్ విద్యా సంవత్సరానికి స్కూలుకి వెళ్లేసరికి ఉపాధ్యాయులను కూడా నియామకాలు చేపట్టి మనం పంపిస్తామని చెప్పారు కానీ మరోవైపు నోటిఫికేషన్ ఇవ్వకుండా నియామకాలు ఏ విధంగా చేపడతారని



అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులుకు ఇచ్చిన హామీ అమలు కోసం చర్యలు చేపట్టాలని తక్షణమే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని లేకుంటే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని తెలిపారు.

# పోషకాహారాన్ని ప్రోత్సహించడమే పోషణ్ పక్వాడ లక్ష్యం

● పోషణ్ పక్వాడ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించండి: జాయింట్ కలెక్టర్ డా బి.నవ్య

**కర్నూలు ఏప్రిల్ 15:-** పిల్లలు, మహిళలకు ఆరోగ్యకరమైన పోషకాహారం అందించడమే పోషణ్ పక్వాడ లక్ష్యం అని జాయింట్ కలెక్టర్ డా బి.నవ్య తెలిపారుమంగళవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో జిల్లా స్థాయి పోషణ పక్వాడ కార్యక్రమని నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు మరియు ముఖ్యంగా గర్భవతులు, పాలిచ్చే తల్లులు వారి ఆరోగ్యం పట్ల వహించాల్సిన శ్రద్ధ, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన సరైన చర్యలు గురించి అవగాహన కల్పించడమే పోషణ పక్వాడ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.జిల్లా, మండల స్థాయిలో ఈ కార్యక్రమాలను మరింత ఎక్కువగా నిర్వహించాల్సిన బాధ్యత మన పై ఉందన్నారు.గర్భవతులు రక్తహీనతకి గురి కాకుండా అవసరమైతే ఐరన్ ఫోలిక్ యాసిడ్ ను సప్లిమెంట్ గా తీసుకోవాలన్నారు. అదే విధంగా ట్రైమెస్టర్ లో తీసుకోవాల్సిన ఇంజెక్షన్ సరైన సమయానికి చేయించుకోవాలన్నారు. డెలివరీ అయిన తర్వాత 3 నెలల వరకు పిల్లలకు తల్లి పాలు ఇవ్వాలని, సంవత్సరం లోపల ఉండే పిల్లలకు ఆరోగ్యపరంగా తీసుకోవాల్సిన విషయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.3 ఏళ్ల పాటు పిల్లల గురించి వారికి ఇవ్వాల్సిన న్యూట్రీషన్లు గురించి అవగాహన ఉండాలన్నారు.పిల్లలకు జంక్ ఫుడ్ లాంటివి అలవాటు చేయకుండా చిరుధాన్యాల ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం చేసి పిల్లలకి పెట్టాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం



గర్భవతులకు పోషన్ ట్రాకర్ ద్వారా టేక్ హెూమ్ రేషన్ కిట్లను కూడా ఉన్నారన్నారు.0 నుండి 5 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలు చాలామందికి బర్త్ సర్టిఫికెట్లు లేవని, ఆరోగ్యశాఖ ఐసిడిఎస్ శాఖ సమన్వయంతో కలిసి పనిచేసి బర్త్ సర్టిఫికెట్ లేని పిల్లలకు బర్త్ సర్టిఫికెట్ లు ఇప్పించే విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ కి వచ్చే పిల్లలకు బర్త్ సర్టిఫికెట్ ఉందో లేదో వెరిఫై చేయాలన్నారు.అదే విధంగా గర్భవతుల రిజిస్ట్రేషన్ పోర్టల్ లో రిజిస్టర్ అయిన వారికి సర్టిఫికెట్ అందిందో లేదో కూడా వెరిఫై చేసుకోవాలని కలెక్టర్ డి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు.ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ ఆర్జెడి రోహిణి మాట్లాడుతూ తల్లులు తమ పిల్లలని శక్తి వంతులుగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు . పిల్లలకు చక్కెర , మైదాపిండి , చాక్లెట్ లు లేని మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలని , వారు ఒబిసిటీ కి చేరుకోకుండా చర్యలు తీసుకోవాలని తద్వారా వారిని శక్తివంతులుగా తయారు అవతారన్నారు. గర్భవతులు ఆహార నియమాలను పాటిస్తూ అంగన్వాడి కేంద్ర ఆహారాన్ని తీసుకోవాలని , తగిన వ్యాయామం, యోగా చేయాలని సూచించారు. ఐసిడిఎస్ పిడి నిర్మల మాట్లాడుతూ ఈనెల 8వ తారీఖు నుండి 22 తేదీ వరకు జరుగుతున్న పక్షం రోజుల పోషణ్ పక్వాడ అవగాహన కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు మరియు బాలింతలు తమ ఆరోగ్యం కొరకు ప్రభుత్వం చేస్తున్న సౌకర్యాలు, సూచనలు వినియోగించుకుని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. గర్భవతి నుండి రెండు సంవత్సరాల శిశువు అయ్యేంతవరకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ పిల్లల సంరక్షణ చేయాలని అవసరమైన వైద్య సలహాలు తీసుకోవాలని మరియు పిల్లల ఆరోగ్యం పట్ల పూర్తి శ్రద్ధ వహించాలని సూచించారు. డిఎంహెచ్ఓ శాంతి కళ మాట్లాడుతూ గర్భవతులు మరియు బాలింతల కు కావలసిన ఐరన్ సప్లిమెంట్లు, టీకాలు, మందులు, ఆరోగ్య సూచనలు ఆశా వర్కర్లు , ఏఎన్ఎం ల ద్వారా తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలియజేశారు. అంగన్ వాడి కేంద్రాల ద్వారా సరఫరా చేసే ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. తల్లిపాల ఆవశ్యకతను తెలుసుకొని పిల్లలకు 6 నెలల దాకా తల్లిపాలు తప్పక ఇవ్వాలని సూచించారు. వెయ్యి రోజులు వరకు పిల్లలను వారి పెరుగు దల ను నిశితంగా గమనించాలని అవసరమైతే వైద్యులను సంప్రదించాలని కోరారు.అంతకుముందు మిల్లెట్ లతో తయారు చేసిన పౌష్టిక ఆహార పదార్థాల ప్రదర్శన స్టాల్స్‌ను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు.అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీలకు సామూహిక సీమంతాల కార్యక్రమాలను నిర్వహించారు.కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సిడిపీఓ లు తదితరులు పాల్గొన్నారు.

# మీరంతా విజేతలు... మీకు హ్యాట్సాఫ్



● మిమ్మల్ని చూసి చాలా గర్వపడుతున్నా!: మంత్రి లోకేష్

**తాడేపల్లి ఏప్రిల్ 15:-** మీరంతా ప్రభుత్వ విద్య పరువును కాపాడారని, ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి మంచి మార్కులు రావనే ముద్రను చెరిపేశారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మీరంతా విజేతలు మీకు హ్యాట్సాఫ్ మీ అందరితో ఇలా కూర్చోవడం నా అదృష్టం మిమ్మల్ని చూసి చాలా గర్వపడుతున్నాని భావోద్వేగానికి గురయ్యారు ప్రైవేటు ఇంటర్ కాలేజీలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యనభ్యసించి మార్కుల్లో రాష్ట్రస్థాయి టాపర్ లుగా నిలిచిన 52 మంది విద్యార్థులను “షైనింగ్ స్టార్స్-2025” పేరుతో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అభినందించి సన్మానించారు. ఉండవల్లి నివాసంలో జరిగిన “షైనింగ్ స్టార్స్-2025” కార్యక్రమంలో విద్యార్థులకు గోల్డ్ మెడల్ అందించి ల్యాప్ ట్యాప్ లను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు నా హృదయపూర్వక నమస్కారాలు. విద్యార్థుల విజయాన్ని సెలబ్రేటే చేసుకునేందుకు ఇక్కడకు రావడం జరిగింది. పేదరికం వల్ల విద్యార్థులు చదువుకు దూరం కాకూడదు. ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబుయనాయుడు ఆదేశించడం జరిగింది. జూనియర్ కాలేజీల విషయానికి వస్తే వైసీపీ ప్రభుత్వంలో మధ్యాహ్న భోజన పథకాన్ని రద్దు చేశారు. పాయకాపురంలో ఓ చెల్లితో మాట్లాడినప్పుడు తల్లిదండ్రులను కోల్పోయిన తనను చేపలమ్మి వాళ్ల అమ్మమ్మ చదివిస్తోందని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించడం వల్ల ఆమెపై భారం తగ్గిందని చెప్పడం జరిగింది. **ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి మంచి మార్కులు రావనే ముద్రను చెరిపేశారు** మీరందరూ విజేతలు. ప్రభుత్వ కాలేజీల్లో చదివిన వారికి మంచి మార్కులు రావనే ముద్రను చెరిపేశారు. ఇవాళ మీరందరూ బ్రాండ్ అంబాసిడర్స్. విద్యార్థుల మధ్య పోటీ ఉండాలి. నేను తొమ్మిదో తరగతిలో ఉన్నప్పుడు ఆడుతూ, పాడుతూ ఉండేవాడిని. క్రికెట్ ఆడేవాడిని. పదో తరగతికి వచ్చిన తర్వాత నన్ను బాగా రుద్దారు. నేను కూడా రుద్దుడు బ్యాచ్ నే. తర్వాత ఇంటర్ రెండేళ్లు బాగా కష్టపడ్డాను. మూడేళ్ల పాటు చాలా కీలక సమయం. తర్వాత స్టాన్ ఫోర్డ్ లో ఎంబీయే చేశాను. వరల్డ్ బ్యాంక్ లో పనిచేశాను. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంటర్ విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చాం. టెక్ట్స్, నోట్ పుస్తకాలు అందించడంతో పాటు మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించాం. ప్రిన్సిపల్స్ కు ప్రమోషన్లు ఇవ్వడం జరిగింది. ఇలా అనేకం చేశాం. ఇంకా చేయాల్సినవి చాలా ఉన్నాయి. విద్యాశాఖలో జూన్ నాటికి సంస్కరణలు పూర్తిచేసి అనంతరం లెర్నింగ్ అవుట్ కమ్స్ పై దృషి పెడతాం.**మీరంతా విజేతలు. మీకు హ్యాట్సాఫ్..! మీరంతా ప్రభుత్వ విద్య పరువును కాపాడారు..మిమ్మల్ని చూసి చాలా గర్వపడుతున్నా..** ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ కాలేజీల్లో రాష్ట్రస్థాయి టాపర్లుగా నిలిచిన మీరంతా విజేతలు. మీకు హ్యాట్సాఫ్. విలువలు మర్చిపోకూడదు. విలువలు మర్చిపోతే జీవితాంతం మిమ్మల్ని ఎవరూ నమ్మరు. మీరంతా జీవితంలో అద్భుతంగా రాణించాలని కోరుకుంటున్నా. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలి. డ్రీమ్ బిగ్.. స్టే గ్రౌండెడ్. మీరంతా జీవితంలో విజయాలు సాధించి దేశం కోసం నిలబడాలి. మీ అందరితో ఇలా కూర్చోవడం నా అదృష్టం. నేను చదువుకునే రోజుల్లో నేనెప్పుడూ టాపర్ ను కాను. బ్యాంక్ బెంచ్ స్టూడెంట్ ను. మిమ్మల్ని చూసి చాలా గర్వపడుతున్నా. మీరంతా ప్రభుత్వ విద్య పరువును కాపాడారు. ఇవాళ జరిగిన కేబినెట్ లో కూడా పలువురు మంత్రులు అభినందించారు. చాలా బాగా చేశారని చెప్పారు. సక్సెస్ వచ్చిన తర్వాత బాధ్యత పెరిగిందని.. ఇది తొలి అడుగు మాత్రమేనని అన్నారు.

# పక్స్ బోర్డ్ ఆమెంబ్మెంట్ బిల్లు 2025 రాజ్యాంగ వ్యతిరేకం




**కడప ఏప్రిల్ ఏప్రిల్ 15 :-** బాక్స్ బోర్డు ఆమెంబ్మేంట్ బిల్లు 2025 రాజ్యాంగ వ్యతిరేకం అంటూ మాజీ డిప్యూటీ సీఎం రంజాద్ భాష అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా కడప నగరంలోని మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నివాస కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ భాష మాట్లాడుతూ ఆర్టికల్ 13,14,15, 21,25,26, 29,30 300-A ఉల్లంఘనకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని కలరాసారు.ఈ బిల్లుకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశాం.16 వ తేదీ దీనికి సంబంధించి హియరింగ్ కు వస్తుంది.. ఆరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ తరపున వాదనలు వినిపిస్తారు.మొదటి నుండి ఈ బిల్లుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ వ్యతిరేకమని స్పష్టం చేసింది.పార్లమెంట్ లో బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని వైఎస్ఆర్సీపీ ఎంపీలకు విప్ కూడా జారీ చేశారు.తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పై టీడీపీ దుష్ప్రచారం చేయడం విడ్డూరం.రెండు నాలుకల ధోరణి అన్నారు. రెండు కళ్ళ సిద్ధాంతం ఎవరిది అనేది.. ఏ పార్టీ అనేది ప్రజలకు అందరికీ తెలుసు.ఇప్పటికైనా వైఎస్ఆర్ కాంగ్రెస్ పై దుష్ప్రచారం మానుకోవాలి ఈ చట్టంలో సవరణలు చేసేలా చూస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు.ఎక్కడా బిల్లులో చంద్రబాబు సవరణలు జరగలేదు.కార్పొరేటర్లు అలీ అక్బర్, జహీర్,డిష్ జిలాన్, మహమ్మద్ షఫీ,అస్మతుల్లా ఖాన్, నార్త్ జోన్ అధ్యక్షులు బీహెచ్ ఇలియాస్, మాజీ కార్పొరేటర్ పవర్ అల్తాఫ్, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి జాఫుల్లా, నాయకులు జమీల్, రిజ్వాన్, రాయల్ బాబు, డాక్టర్ అస్గర్ అలీ ఖాన్, అక్బర్ అలీ, ఎండి అబ్దుల్లా, మాస్టర్ అహ్మద్, సలీం సాహెబ్, అబ్దుల్ సుభాన్, అల్లా బకాష్ తదితరులు పాల్గొన్నారు.

# డీలర్లకు సమావేశం నిర్వహించిన వ్యవసాయ అధికారి మధుసూదన్ రెడ్డి



**తొండూరు ఏప్రిల్ 15 :**బిమండల పరిధిలోని తొండూరు మండల వ్యవసాయ అధికారి ఆఫీస్ నందు అగ్రికల్చర్ ఆఫీసర్ డీలర్ల సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి ఎస్. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క డీలర్ తమ యొక్క షాపు నందు స్టాక్ బోర్డు, బిల్ బుక్కులు, స్టాక్ రిజిస్టర్లు తప్పనిసరిగా ఉంచుకోవాలని వాటినిఅప్డేట్ నిర్వహిస్తూ వాటిని సక్రమంగా నిర్వహించాలని అటు రైతులు మందులు కానీ ఎరువులు కానీ విక్రయిస్తే వాటికి రసీదు ఇచ్చి పంపాలని అలా ఇవ్వనిచో రైతులకు సమస్యలు వచ్చినప్పుడు దుకాణదారులు వాటి వాటి పైన బాధ్యతలు తీసుకోవాల్సి ఉంటాయని హెచ్చరించారు. అలా ప్రతి ఒక్క డీలరు బాధ్యతగా ఉండాలని ప్రతి ఒక్కటి బాధ్యతగా నిర్వహించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్, డీలర్లు పాల్గొన్నారు

# నష్టపోయిన రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుంది

● తుంగభద్ర ప్రాజెక్ట్ హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి



**పులివెందుల రూలర్ ఏప్రిల్ 15:-** సోమవారం రాత్రి ఈదురు గాలులతో పులివెందుల నియోజకవర్గము లింగాల మండలంలోని గుణకనపల్లె,పెద్దకుడాల తదితర గ్రామాల్లో ఉద్యాన పంటలు అరటి, పంట దెబ్బతిన్నడం జరిగింది. నష్టపోయిన అరటి తోటలను లింగాల మండల టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించిన తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి.ఈ సందర్భంగా మారెడ్డి జోగిరెడ్డి మాట్లాడుతూ వీచిన ఈదురు గాలులకు రైతన్నలనుకోలుకునిదెబ్బతీసింది..అరటి చెట్లు నేల కూలడం చాలా బాధ అనిపిస్తుంది. నష్టపోయిన రైతాంగానికి వెన్నుదన్నుగా ఉంటామని రైతులను అన్ని విధాల ఆదుకుంటాం పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం అందజేస్తం అధికారుల నివేదిక ప్రకారం పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందజేస్తంమని హామీ ఇచ్చిన మారెడ్డి జోగిరెడ్డి గారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల ఇంచార్జ్ విశ్వనాథ రెడ్డి, కడపజిల్లా టీడీపీ కార్యదర్శి గడ్డం అమర్,రాఘవ రెడ్డి తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు

# బాల్య వివాహాలపై అవగాహన

**బొమ్మనహల్ ఏప్రిల్ 15:-** మండల పరిధిలోని గోవిందవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఉన్న పిల్లలకు బాల్య వివాహాలుపై దేశానికి ఎవరోధలు మరియు చట్టరీత్యా నేరం అన్న అంశంతో,ఈ వివాహల వల్ల మాతృ,శిశు మరణాలు ఎక్కువ అవుతాయని మానసిక లేమి వల్ల అనార్థాలు సంభావిస్తాయని,హెల్త్ ఎడ్యుకేటర్ విజయభారతి అవగాహన కల్పించారు,ఇ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల,సియల్ స్వామి, ప్రధానఉపాధ్యాయుడు రాజసురుడు,ఎంఎల్ హెచ్ పిఓ, మల్లమ్మ,ఏఎన్ఎం,ఆశాలు, పాఠశాల విద్యార్థులు,పాల్గొన్నారు,



# ముస్లింల పక్షపాతి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి

● కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును సవాల్ చేస్తూ

సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిన వైసీపీ




**పులివెందుల ఏప్రిల్ 15:-** ముస్లింల పక్షపాతి వైయస్ జగన్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు బిల్లును వెనక్కు తీసుకోవాలని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం జరిగింది. మంగళవారం పాత ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ముస్లిం నాయకులు నూర్ భాషా సంఘ అధ్యక్షులు రసూల్, జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా, మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ ఖాదర్ బాషా, ముత్తవలీలు బాషా హమీద్, షబ్బీర్, అక్బర్, నూర్, మురారి చింతల సర్పంచ్ బాబా హుస్సేన్, కో ఆప్షన్ ఎంపీటీసీ రజాఖ్ బాబావలి, బాదుల్లా, ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ముస్లింల హక్కులను కాలరాస్తుఅన్నారు. రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 15,16,24 25 ద్వారా మత సంస్థల స్వేచ్ఛను భంగం కలిగించే విధంగా ఆస్తులను కాపాడుకొనే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొని వస్తున్న నల్ల చట్టాలు వలన ముస్లిం, క్రిష్టియన్, ఇతర మతస్తులను గాయపరుస్తున్నట్లు ఉందన్నారు. లౌకిక వాదులందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం దురాగతాలపై సమిష్టిగా పోరాటం చేయాలని కోరారు. పార్లమెంటులో వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసిన ఎంపిలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. భారత రాజ్యాంగ స్పూర్తిని తుంగలో తొక్కి కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం బిల్లు రాజ్యాంగ విరుద్ధం అన్నారు. ముస్లిం ప్రజల ఆందోళనకు గురి చేస్తున్న వక్ఫ్ బిల్లును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి రాష్ట్ర ముస్లిం సంఘాలు సమాజం రుణపడి ఉందని తెలిపారు.. ఈ కార్యక్రమంలోచెన్నారెడ్డి కాలనీ బాబావల్లి, తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# నూతన సిఐ చాంద్ భాషను కలిసిన వైసిపి మైనార్టీ నాయకులు



**పులివెందుల అర్బన్ ఏప్రిల్ 15:-** పులివెందుల అర్బన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన చాంద్ భాషను పులివెందుల ముస్లిం మైనారిటీ నాయకులు జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూరుల్లా, నూర్ భాషా సంఘ అధ్యక్షులు ఓ రసూల్ ఇతర మైనారిటీ నాయకులు ఆధ్వర్యంలో దుశాల్వతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సిఐ చాంద్ బాషా ముస్లిం మైనారిటీ నాయకులతో ఆప్యాయంగా పలకరిస్తూ పలు విషయాలు వారితో మాట్లాడుతూ పులివెందుల పట్టణ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ కార్యక్రమాలు జరగకుండా ప్రజల ప్రజా ప్రతినిధుల నాయకుల సహకారంతో ప్రజలకు సేవలు అందించే విధంగా అందుబాటులో ఉంటానని వారితో పలు విషయాలు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజాఖ్ , వైసిపి చెన్నారెడ్డి కాలనీ ఇంచార్జ్ బాబా వలి, ముహమ్మదియ మసీదు ముత్తవళి బాషా, అక్బర్ వైసీపీ మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గాలి వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వ ఆదుకోవాలి: రైతు సంఘం డిమాండ్

**రామాపురం ఏప్రిల్ 15:-** రామపురం మండలంలో సోమవారం సాయంత్రం కురిసిన గాలివానతో నష్టపోయిన రైతాంగానే వెంటనే ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండలంలో గాలివాన ప్రభావం తో నష్టపోయిన పంటలను మంగళవారం రంగారెడ్డిపరిశీలించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్నటి దినము కురిసిన అకాల గాలివాన దెబ్బకు దశాబ్దాల మామిడి చెట్లు నేలకొరిగాయని టన్నులలో మామిడికాయలు రాలిపోయాయని రైతుకు అపార నష్టాన్ని కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ప్రాంతంలో వర్షాలు సక్రమంగా కురువక రైతాంగం మామిడి తోటల ను బిడ్డలను పెంచుకున్నట్లు పెంచుకున్నారని అలాంటి చెట్లు వేర్లతో సహా నేలకు ఒరిగి పోయిన మామిడి చెట్లనుచూసి రైతులు బిడ్డలను పోగొట్టుకున్న తల్లిదండ్రుల రోధిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు బోర్ల కింద సాగుచేసిన పొద్దు తిరుగుడు వరి పంటలు నేలమట్టం అయ్యాయని మండలంలోని వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ రెవెన్యూ శాఖ అధికారులు గ్రామాలలో పర్యటించి పంట నష్టాన్ని గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు రైతులకుసబ్సిడీ ఇన్సూరెన్స్ అదేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు పంటల బీమా అన్నదాత సుఖీభవ వెంటనే మంజూరు చేసి రైతులకు ఖాతాలో జమ చేసి నష్టపోయిన రైతులు ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఆయన వెంట రైతు సంఘం నాయకులు షబ్బీర్ భాష శివారెడ్డి లక్ష్మిరెడ్డి కిరణ్ రెడ్డి పురుషోత్తం రెడ్డి రామ్మోహన్ మదన యువరాజు రైతులు పాల్గొన్నారు



# దొంగతనం కేసులో ముద్దాయి అరెస్టు



**ఆదోని ఏప్రిల్ 15:-** మార్చి నెల 28వ తేదీ ఓ ఇంట్లో చొరబడి మహిళను కత్తితో బెదిరించి దొంగతనానికి పాల్పడిన కేసులో ముద్దాయిని అరెస్టు చేసినట్లు ఆదోని డిఎస్పి హేమలత తెలిపారు. మంగళవారం హామీ సందర్భంగా విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆదోని పట్టణంలోనీ వెంకన్నపేటలో గత నెల మార్చి 28వ తేదీ ఓ ఇంట్లోకి చేరబడి మహిళా మెడ పై కత్తి పెట్టి ఆమె గొంతులో ఉన్న బంగారు నల్లపూసలహారాన్ని ఎత్తుకెళ్లిన సంఘటనపై ఆదోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశామన్నారు. సి సి ఫుటేజ్ ఆధారంగా గుర్తించామని, ఆదోనిలోని వడ్డే గేరికి చెందిన వడ్డే రవికుమార్ గా గుర్తించి అతనికోసం గాలింపు చేపట్టామన్నారు. నిన్న14వ తేదీ సోమవారం స్థానిక రైల్వే స్టేషన్ ప్రాంతంలో అతన్ని పట్టుకున్నామన్నారు. అతని వద్ద నుండి 24 గ్రాములు, 10.50 గ్రాముల బంగారంతో పాటు నగదు 1.50 లక్షలు స్వాధీనం చేసుకున్నామన్నారు. అరెస్ట్ చేసిన అనంతరం అతన్ని రిమాండ్ కు తరలించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 2వటాన్ సిఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాని చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలి



**పత్తికొండ ఏప్రిల్ 15:-** భారతదేశ అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటాన్ని పత్తికొండ డివిజన్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ గోవర్ధన్ నాయుడు అన్నారు. మంగళ వారం కర్నూలు జిల్లా పత్తికొండ ఆర్డిఓ కార్యాలయంలో బిజెపి నాయకులు ఆర్డిఓ భరత్ నాయక్ ను కలిసి ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటాన్ని అందించారు. డివిజన్ పరిధిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పకుండా నరేంద్ర మోడీ చిత్రపటం ఉండేలా చూడాలని కోరారు. బిజెపి సీనియర్ నాయకులు దండి మల్లికార్జున, పూన మల్లికార్జున, శంకరయ్య, మద్దికేర చంద్రశేఖర్, భాస్కర్, నరేష్, రామాంజి తదితరులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే చర్యలు తప్పవు: సీఐ కృష్ణారెడ్డి



**చెన్నూరు ఏప్రిల్ 15:-** చెన్నూరు మండలంలో చట్ట వ్యతిరేకమైన చర్యలకు ఎవరైనా పాల్పడినట్లయితే వారిపై చర్యలు తప్పవని సీఐ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేస్తూ, మండల పరిధిలో ఎవరైనా సభలు, సమావేశాలు నిర్వహించు కునేటట్లయితే వారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకో వాలని తెలియజేశారు. అదేవిధంగా ఎవరైనా మండల వ్యాప్తంగా ఎలాంటి ర్యాలీలు చేపట్టాలన్న, సభలు, సమావేశాలు, ఉత్సవాలు నిర్వహించుకోవాలన్న ఖచ్చితంగా పోలీస్ ల అనుమతి తీసుకోవాలని తెలియజేశారు. అలాగే ఏవైనా ఫంక్షన్లు, జాతరలలో డీజే లు పెట్టుకోవాలన్నా కూడా పర్మిషన్ తప్పనిసరి అన్నారు అలా కాకుండా ఇష్టానుసారం ప్రవర్తిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండల ప్రజలు వీటిని అనుసరించాలని సి,ఐ, మండల ప్రజలకు తెలియజేయడం జరిగింది.

# హజరత్ నాగూర్ భాషా దర్గా ఉరుసు ఉత్సవాలలో ప్రత్యేక ప్రార్థనలు

**కడప ఏప్రిల్ 15:-** కడప నగరం వినాయక నగర్ సర్కిల్ఉన్నటువంటి హజ్రత్ నాగూర్ బాష దర్గా ఉరుసు ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వివిఎస్ అమీర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సి ఎస్ నాసిర్ అలీ, ఎజాస్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికులను ఆప్కాస్‌లో కొనసాగించాలి

**• సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ రామాంజులు**




**రాయచోటి బ్యూరో ఏప్రిల్ 15:-** ఆప్కాస్ లో ఉన్న మున్సిపల్ కార్మికులు ప్రభుత్వ ఉద్యోగులు కాదని ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచడం సాధ్యం కాదని గ్రాట్యుటీ వర్తించదంటూ రాష్ట్ర మునిసిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ బుధవారం జారి చేసిన సర్క్యులర్ ను వెంటనే ఉపసంహరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ( సి ఐ టి యు) సీఐటీయూ జిల్లా. ప్రధాన కార్యదర్శి ఎ. రామాంజులు పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆప్కాస్ అనే సంస్థ ప్రభుత్వ అధికారుల ఆధీనంలో నడుస్తున్న సంస్థ. అవుట్ సోర్సింగ్ ఏజన్సీల కోసం ఏర్పాటు చేసినట్లు సాంకేతిక కారణాలను సాకుగా చూపి చట్టబద్ధంగా అమలు కావలసిన గ్రాట్యుటీ పథకం అమలు నిరాకరించడం ప్రభుత్వ నిరంకుశ చర్యలకు నిదర్శనం. ప్రభుత్వ ఉద్యోగుల అయితేనే గ్రాట్యుటీ. వర్తిస్తుందనే అర్థంలో ప్రభుత్వం చెప్పడం అవివేకంతో కూడుకున్న చర్య. యజమాని కార్మికుడు సంబంధం ఉన్న ప్రతి సంస్థలోనూ ఉద్యోగులు, కార్మికులు ఎవరికైనా గ్రాట్యూటీ వర్తిస్తుందని తెలిపారు. అనంతరం మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు బీవీ రమణ,చెన్నయ్య రాంబాబులు మీడియా తో మాట్లాడుతూ టీ యల్ యఫ్ లోని 8 నెలల పెండింగ్ పి యఫ్ బకాయిలు ఇవ్వాలని డ్రైవర్లకు36 జి ఓ అమలు చేసి 24500 ఇవ్వాలన్నారు.ఆప్కాస్ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులు కాదని ఇప్పుడు చెప్తున్న ప్రభుత్వం గత నాలుగేళ్లుగా 60 ఏళ్లు నిండిన వారిని ఉద్యోగులు అనే కారణంతో ఉద్యోగాల నుండి బలవంతంగా పదవీ విరమణ చేయించారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆప్కాస్ ప్రారంభించినా ప్రస్తుత తెలుగుదేశం కూటమి పభుత్వం కూడా ఆ ప్రభుత్వ అడుగుల్లోనే అడుగులు వేస్తూ గత 9 నెలల్లో వందలాది మందిని 60 ఏళ్లు నిండాయనే సాకుతో ఉద్యోగాల నుండి బలవంతంగా రిటైర్మెంట్ చేయించారు. మరి అలాంటప్పుడు ఇప్పటివరకు బలవంతంగా రిటైర్మెంట్ చేసిన వారందరినీ తిరిగి వీధుల్లోకి ఈ ప్రభుత్వం తీసుకుంటుందా? కార్మికులకు వెంటనే జవాబు చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ పద్ధతుల్లో జారీ చేసిన సర్క్యులర్ ను వెంటనే ఉపసంహరించి మునిపల్ పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులందరికీ గత 17 రోజులు సమ్మె సందర్భంగా ప్రభుత్వం వ్రాతపూర్వకంగా ఇచ్చిన ఒప్పందం మేరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ తో కూడిన పదవీ విరమణ వయసును 62 ఏళ్లకు పెంచాలని , గ్రాట్యుటీ అమలు చేయాలి లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాటాలకు పూనుకోవాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.

# నిబంధనలకు నీళ్లు పట్టించుకోని కార్పొరేట్

**• పాఠశాలలు సెలవు దినాలలో తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థల పైన చర్యలేవి • ప్రారంభానికి ముందే అడ్మిషన్ లా?**

**ఉరవకొండ ఏప్రిల్ 15 : -** ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు నిబంధనలకు పాతారేశాయి. ప్రభుత్వ జీవోలకు విరుద్ధంగా సెలవు దినాల్లో తరగతులు నిర్వహించటం, విద్యా సంవత్సరానికి ముందే అడ్మిషన్లకు తెరలేపటం చేస్తున్నాయంటూ విద్యార్థి సంఘాలు దుమ్మెత్తి పోశాయి. జిల్లా విద్యాధికారులు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు కొమ్ముకాస్తున్నాయంటూ ధ్వజమెత్యాయి. ఈ నేపథ్యంలో అనంతపురం జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలలో ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఈరోజు అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారికి ప్రసాద్ బాబు సార్ కి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 2025 26 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ఏప్రిల్ మాసంలోనే కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు, విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్ముతున్న సేతుస్కూల్ నారాయణ శ్రీచైతన్య భాష్యం మరియు వివిధ కార్పొరేట్ విద్యా సంస్థల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,, పుస్తకాల పేరుతో ఒకటో నుంచి 5వ తరగతికి పదివేల నుంచి 15 వేల వరకు పుస్తకాలు అమ్ముతున్నారు,, ఈ విద్యా సంవత్సరం కొత్తగా విద్యార్థుల తల్లితండ్రుల ఇంటి వద్దకే జొమాటో రూపంలో పుస్తకాలు పంపిస్తున్నారని పేర్కొన్నారు. సెలవు దినాలలో ప్రభుత్వం ఎండాకాలం మాసంలో మధ్యాహ్నం వరకే విద్యా సమస్యల నిర్వహించాలని తెలియజేసినప్పటికీ కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యులు ఆ నిబంధనలను తుంగలో తొక్కుతూ సాయంత్రం వరకు తరగతులు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు,, అదేవిధంగా జిల్లావ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల ఒక బ్రాంచ్ కు అనుమతి తీసుకొని ఐదు ఆరు బ్రాంచ్లు నడుపుతున్నారని పేర్కొన్నారు,, నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు చేస్తూ ప్రచార ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన విద్యాసంస్థల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్ముతున్న కార్పొరేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశీ సహాయ కార్యదర్శి చందు నగర అధ్యక్షులు మంజునాథ్ నగర సహాయ కార్యదర్శి సమీర్ నాయకులు పవన్ సాయి తదితరులు పాల్గొన్నారు



# కమర్షియల్ గ్యాస్ సిలిండర్లనే హెూటల్లలో వాడాలి

**• విజిలెన్స్ ఇన్స్పెక్టర్ నాయకుల నారాయనప్ప**



**పులివెందుల ఏప్రిల్ 15:-** కడప రీజనల్ విజిలెన్సు మరియు ఎన్ఫోర్స్ మెంట్ అధికారి శ్రీనివాస రావు ఆదేశాల మేరకు పులివెందుల పట్టణము సుజాత సినిమా హాల్ వద్ద ఆర్ సతీష్ కుమార్ అనే వ్యక్తిచే నిర్వహించబడుచున్న అభిరుచి ఫ్యామిలీ రెస్టారెంట్ (07 గ్యాస్ సిలిండర్లు) మరియు పులివెందుల పట్టణము నందు డి.వెంకట రామిరెడ్డి అనే వ్యక్తిచే నిర్వహించబడుచున్న గిరి రెస్టారెంట్ (08 గ్యాస్ సిలిండర్లు) ల యందు గృహ అవసరాల నిమిత్తం వాడు గ్యాస్ సిలిండర్లను అక్రమముగా వినియోగిస్తుండగా కడప విజిలెన్స్ అధికారులు మరియు సివిల్ సప్లై అధికారులతో కలిసి అకస్మికంగా తనిఖీ చెయడమైనది. ఈ తనిఖీలలో అక్రమముగా వినియోగిస్తున్న వివిధ ఏజెన్సీలకు చెందిన సుమారు 15 గ్యాస్ సిలిండర్లను పంచనామా ద్వారా జప్తు చేసి, వాటిని తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు తగు సంరక్షణలో ఉంచుకోవలసినదిగా కోరుతూ సివిఎస్ డిటి పులివెందుల కి అప్పగించడమైనది. ఈ పంచనామా ఆధారముగా 48 గంటల లోపల జాయింట్ కలెక్టర్, కడప వారి కోర్టు నందు కేసు ఫైల్ చేయవలసినదిగా తనిఖీ అధికారులలో ఒకరైన సివిఎస్ డిటి, పులివెందుల ని కోరడమైనది మరియు పైన తెల్పిన ఆర్ సతీష్ కుమార్ మరియు డి వెంకట రామిరెడ్డి అనే వ్యక్తుల మీద నిత్యావసర సరుకుల చట్టం,1955 మేరకు 6(ఎ)కేసు నమోదు చేయడమైనది. విజిలెన్స్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ హెూటలలో వాణిజ్య సముదాలయాలలో గురువా అవసరాలు వాడే గ్యాస్ సిలిండర్లు కాకుండా కమర్షియల్ గ్యాస్ సిలిండర్లనే వాడాలని అలా కాకుండా ఇతర గ్యాస్ సిలిండర్లు వాడడం చట్టరీత్యా నేరమని తెలిపారు.ఈ తనిఖీలలో విజిలెన్సు అధికారులైన నాయకుల నారాయనప్ప - ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, యం శివన్న- ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, బి బాబు మోజెస్ - పులివెందుల డిప్యూటీ తాసిల్దార్ సుధీర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# దార్తి ఆబా జన్ జాటియ గ్రామ ఉత్కర్ష అభియాన్ పక్కాగా అమలు అవ్వాలి

**• జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్**



**రాయచోటి ఏప్రిల్ 15:-** దార్తి ఆబా జన్ జాటియ గ్రామ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమాన్ని గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో పక్కాగా అమలు అవ్వాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో నిర్వహించబడే దార్తి ఆబా జన్ జాటియ గ్రామ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంపై జిల్లా గిరిజన సంక్షేమ శాఖ హౌసింగ్ పంచాయతీరాజ్ గ్రామీణ నీటి సరఫరా శాఖ విద్యుత్ వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖల అధికారులతో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సురేష్ సమావేశాన్ని ప్రారంభిస్తూ అన్నమయ్య జిల్లాలో నాలుగు మండలాలలోని 17 గ్రామాలు ఈ కార్యక్రమం కింద ఎంపిక కాబడ్డాయని ఈ గ్రామాలలో 50 శాతం పైబడి జనాభా గిరిజనులు ఉన్నట్లుగా జిల్లా సంయుక్త కలెక్టర్ కు వివరించారు. ఈ గ్రామాలలో వివిధ శాఖల సమన్వయంతో కేంద్ర ప్రభుత్వ సహాయంతో పక్కా ఇళ్ల నిర్మాణం, జలజీవన్ మిషన్, ఇంటింటికి విద్యుత్తు, సోలార్ ప్యానల్ నిర్మాణం, జాతీయ హెల్త్ మిషన్, ఉజ్వల యోజన, పోషణ్ అభియాన్, సమగ్ర శిక్ష, తదితర పథకాలను అమలు చేయబోతున్నామన్నారు. అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులు 50 శాతం పైగా ఉన్న గ్రామాలపై దృష్టి సారించారని పార్టీ అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ మరియు మండల స్థాయి కమిటీలు ఎప్పటికప్పుడు ఈ కార్యక్రమాలపై సమీక్ష సమావేశాలను నిర్వహించుకొని సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు పక్కాగా అమలయ్యేల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొన్ని గ్రామాలలో కొంతమంది లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అమలు అవ్వని పక్షంలో వారందరికీ సహాయ సహకారాలు అందించి సంక్షేమ మరియు అభివృద్ధి ఫలాలను వారికి అందజేయాలన్నారు. అటవీ ప్రాంతం ఉన్న గ్రామాలలో అటవీ హక్కుల చట్టాలను అమలు చేసి గ్రామస్తులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డులు, గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద లబ్ధిదారులకు ఇచ్చే కార్డులు అందని వారికి అందేలా చేయాలన్నారు. కిసాన్ సమాన్ నిధి పథకానికి సంబంధించిన లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శింగనమల నియోజకవర్గం అధ్యక్షులుగా కొర్రపాడు నాగేంద్ర




**ఉరవకొండ ఏప్రిల్ 15:** డీజిపి శింగనమల నియోజకవర్గం అధ్యక్షులుగా కొర్రపాడు నాగేంద్ర ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కార్యాలయం లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు రాకెట్ల చందు నాయక్ మాట్లాడుతూ గతంలో బుక్కరాసముద్రం మండల అధ్యక్షులుగా ఉంటూ ఎన్నో ఉద్యమాలు చేసిన కొర్రపాడు నాగేంద్రను దళిత గిరిజన ప్రజా సంఘం శింగనమల నియోజకవర్గం అధ్యక్షులుగా ఎన్నుకుంటూ దళిత గిరిజన ప్రజా సంఘం నిర్మాణం చేస్తూ సమాజంలో జరుగుతున్న అసమానతలను రూపుమాపే విధంగా పోరాటాలు చేయాలని పిలుపు నిచ్చారు పోరాటంలో ఎలాంటి విపక్షత చూపించకుండా సమ సమాజ నిర్మాణం కోసం పాటుపడుతూ మహనీయులు చూపించినటువంటి మార్గంలో నడవాలని మండల వ్యాప్తంగా దళిత గిరిజన ప్రజా సంఘం నిర్మాణానికి బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో దళిత గిరిజన ప్రజా సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు షేక్ నిజామ్ గిరిజన ఐక్య సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మూడు కేశవ నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి ఆటో బోల్తా 15 మంది విద్యార్థులకు గాయాలు

**బొమ్మనహాళ్ ఏప్రిల్ 15:-** పాఠశాల విద్యార్థులను తరలిస్తున్న ఆటో బోల్తా పడింది.ఈ ఘటనలో 15 మందికి పైగా విద్యార్థులు గాయాలపాలయ్యారు. వివరాలు మేరకు మండలంలోని కానాపురం, కోత్తురు,గ్రామాలకు చెందిన పలువురు విద్యార్థులు డీ. హీరేహాల్ మండలం,సోమలపురం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు విద్యార్థులకు బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఒక ఆటోలో తరలిస్తున్నారు,మంగళవారం మద్యాహ్నం పాఠశాల నుండి స్వగ్రామాలకు తిరిగి ఇంటకి వస్తున్న సమయంలో కానాపురం గ్రామ సమీపంలోని మలుపు వద్ద డ్రైవర్ చంద్ర నిర్లక్ష్యంతో ఆటో బోల్తా పడింది.శ్రీశాంత్,కావ్యశ్రీ, జయలత,భూమిక,గణేష్, హసెన్ కావేరి లతోపాటు మరో ఎనిమిది మంది విద్యార్థులు గాయాలు పాలైరు. స్థానికులు గాయపడిన వారిని బళ్లారి విమ్స్, కు తరలించారు,ప్రాణపాయం తప్పినట్లు స్థానికులు తెలిపారు,

# విద్యార్థుల ప్రతిభను అభినందించిన డీఈవో



**మైదుకూరు ఏప్రిల్ 15 :-** ఏపీ స్టేట్ సబ్ 3 వ జూనియర్ సీనియర్ జిల్లా లాక్రోస్ ఛాంపియన్షిప్ విభాగం ఈనెల 13,14 తేదీల్లో బాపట్ల జిల్లా చీరాలలో జరిగిన లాక్రోస్ చాంపియన్షిప్ 2025-26 గాను మైదుకూరు హై స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం సాధించడం పట్ల డీఈవో వారిని అభినందించారు. మంగళవారం పాఠశాల సందర్శనకు వచ్చి న జిల్లా విద్యాశాఖాధికారి షేక్ ష%శీ%శుద్దీన్ డ్రాపౌట్ అయ్యి మళ్లీ పాఠశాలలో చేరిన విద్యార్థులు పాఠశాలకు వస్తున్నారా,లేదా అని ఆయన పరిశీలించారు. క్రీడల్లో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి బహుమతులు, సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు.ఎంఈవో పద్మలత హెడ్మాస్టర్ జి .రామ మోహన్, పిడి వి.చంద్రావతి, ఎన్ సిసి అధికారి సురేంద్ర నాయక్,పాఠశాల ఉపాధ్యాయులు సూర్య నారాయణ రెడ్డి,శ్రీనివాసులు, సి ఆర్ పి లు విశ్వం ,రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అవగాహన



**మైదుకూరు ఏప్రిల్ 15:-** అగ్నిమాపక వారోత్సవాలు లో భాగంగా మంగళవారం రెండో రోజు ఇంచార్జ్ ఫైర్ ఆఫీసర్ బి.సత్యరాజు ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది మైదుకూరు అగ్నిమాపక కేంద్రం నుండి ప్రజలకు కరపత్రాలు పంచుతూ వారికి అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కల్పించారు. పోరుమామిళ్ల రోడ్డు,మార్కెట్ రోడ్డు రాయల కూడలి, బస్టాండ్ ప్రాంగణంచేరుకొని అక్కడున్న ప్రజలకు కరపత్రాలు పంచుతూ అగ్ని ప్రమాదల పట్ల అవగాహన కొరకు అగ్నిమాపక విన్యాసాలు చేశారు. సిబ్బంది, పోలీసులు, ఏపీఎస్ఆర్టీసీ డిప్యూటీ సూపర్డెంట్ సరోజ ప్రజలు పాల్గొన్నారు.

# వడదెబ్బకు మృతి చెందిన సుశీల కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించాలి: సిపిఎం

**గార్ల, ఏప్రిల్ 15:** మిర్చి తోటలో కూలీ పనులకు వెళ్ళి అస్వస్థతకు గురైన మృతి చెందిన వృద్ధురాలు బాదం సుశీల(57) కుటుంబానికి రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ తరుపున 5 లక్షల రూ.లు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు మంగళవారం సంయుక్త ప్రకటన లో ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని జీవంచి పల్లి గ్రామంకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన సుశీల అనునిత్యం కూలీ పనులకు వెళ్తూ జీవనం సాగిస్తుంది.రోజు లాగానే మిర్చి తోటలో కూలీ పనుల కు వెళ్ళి తీవ్ర అస్వస్థతకు గురై మిరప చేను లోనే మృతి చెందడం విచారకరం అన్నారు. వడదెబ్బతో అస్వస్థతకు గురై మృతి చెందిన సుశీల కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు.

# రెండ్రోజులు కూడా గడవకనే కేసును ఛేదించిన బొమ్మనహాళ్ పోలీసులు

**● హత్యాయత్నం కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్ ● హత్యాయత్నంకు ఉపయోగించిన పిడిబాకు మరియు ద్విచక్ర వాహనం స్వాధీనం**



**బొమ్మనహాల్ ఏప్రిల్ 15:-** మండల పరిధిలోని,కల్లుహోల గ్రామంలో సోమన్నగౌడ్ పై 13 వ తేదీ రాత్రివేళ జరిగిన హత్యాయత్నం కేసులో అదే గ్రామానికి చెందిన బి.గోవిందు, బి.జింకల వన్నప్పలను అరెస్టు చేశామని,సబ్ ఇన్స్పెక్టర్ నబీరసూల్,తెలిపారు.వీరి నుండీ హత్యాయత్నంకు ఉపయోగించిన పిడిబాకు మరియు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు,సోమన్న గౌడ్ తన ఇంటి ముందర నిద్రించే సమయంలో ఈ ఇద్దరు నిందితులు హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు.ప్రస్తుతం అరెస్టయిన ఇద్దరిలో బి.గోవిందు మేనత్త అయిన హనుమక్కతో సోమన్న గౌడ్ పది సంవత్సరాల క్రితం,అక్రమ సంబంధం పెట్టుకుని ఆమెకు అన్యాయం చేశాడు.దీంతో ఆమె మతిస్థిమితం కోల్పోయేందుకు కారణం కూడా కావడం మరియు పరువు తీశాడని అక్కసుతో 13-04-25 రాత్రి సోమన్నగౌడ్ పై ఈ ఇద్దరూ హత్యాయత్నం చేసినట్లు విచారణలో తేలిందన్నారు, ఈనేపథ్యంలో ఈ ఇద్దరు నిందితులను,మంగళవారం ఉదయం నేమకల్లు గ్రామానికి వెళ్ళు రహదారిపై అరెస్టు చేశామని సబ్ ఇన్స్పెక్టర్ నభిరసూల్ తెలియజేశారు,

# గుత్తి కోటలో రోప్ వే ఏర్పాటు చేయాలి

**● రాజశేఖర్ రెడ్డి డిమాండ్**



**ఉరవకొండ ఏప్రిల్ 15 :-** గుత్తి కోటలో రోప్ వే ఏర్పాటు చేసి, పర్యాటక కేంద్రంగా ప్రకటించాలని కోట సంరక్షణ సమితి అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధికారుల దృష్టికి తమ తెచ్చిన ఫిర్యాదులను బుట్ట దాఖలు చేశారని తూర్పారబట్టారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ పడిపోయిన కట్టడాలను తక్షణమే పునః నిర్మించి, హరిత హోటల్ ఏర్పాటు చేయాలని అధికారులను వారు డిమాండ్ చేశారు. కోట పై రో ప్ వే ఏర్పాటు, చేయాలని ఇదివరలో తాము విన్నవించామన్నారు. అధికారులు పంపిన ప్రతిపాదనలు బుట్ట దాఖలు చేసినట్లు సమితి తీవ్ర ఆరోపణలు చేసింది. అత్యంత పురాతనమైన అద్భుతమైన శిల్పకళా కోటగోడ,పురాతనమైన దేవాలయాలు గుర్రపు ఏనుగు శాలాలను అభివృద్ధి పర్చాలన్నారు.రెండువేల సంవత్సరాల చరిత్ర కలిగిన గుత్తి కోటను అభివృద్ధి పరిస్తే టూరిజం అభివృద్ధి జ రుగుతుంది అన్నారు.గుత్తి చుట్టుపక్కల 50 కిలోమీటర్ల మేర కోటను సూచిస్తూ కోటపైన పురాతన కట్టడాల చరిత్రను వివరిస్తూ బోర్డులను, గుత్తి కోట పైన నీళ్లు కోట వద్ద పార్కులు పడిపోయిన కట్టడాలను పునర్నిర్మితం చేసిహరిత హోటల్ ఏర్పాటుచేయాలని అధికారిని కోరారు.కోటపైన రోప్ వే ఏర్పాటు కోసం ఇంతకముందే ప్రతిపాదనలు పంపారు కనుక వాటిని అమలు చేయమన్నారు ఈ కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి గౌరవాధ్యక్షుడు వెంకట రామి రెడ్డి ఉపాధ్యక్షుడు కాశి రావు,కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# వెలుగులోకి 16వ శతాబ్దం నాటి వీరగల్లు

**● రచయిత బొమ్మిశెట్టి రమేష్**

**మైదుకూరు ఏప్రిల్ 15:-** మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని శెట్టి వారిపల్లి గ్రామంలో 16 శతాబ్దం కాలంనాటి వీరగల్లును వెలుగులోకి తెచ్చినట్టు రచయిత ,చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ పేర్కొన్నారు .మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వీరగల్లు విగ్రహంలో వీరుడు కుడి చేతిలో కత్తి, ఎడమ చేతిలో సంగీత వాయిద్య పరికరాన్ని పట్టుకొన్నట్లు ఉందని చెప్పారు.విగ్రహం పై భాగంలో కొన్ని జంతువులుచిత్రీకరించబడ్డాయన్నారు. వీరుని యొక్క క్రింది భాగంలో ఒక రేసు కుక్క చెక్కబడి ఉందని తెలిపారు. గ్రామం పై ఏదేని దాడి జరిగినప్పుడు ఆ దాడిని ప్రతిఘటించి వీరమరణానికి గుర్తుగా ఈ వీరగల్లు విగ్రహాన్ని ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ వీరుడు శైవ భక్తుడు. వీరమరణం పొందక ముందు తన ఎడమ చేతిలో ఉన్న సంగీత వాయిద్య పరికరాన్ని ఆడిస్తూ ,శివుని గురించి ప్రార్థిస్తూ తన్మయత్వం చెంది నాట్యం చేస్తున్నట్లుగా వీరగల్లు ఆనాటి కాలంలో చెక్కబడిందని ఆయన వివరించారు.ఈ వీరగల్లు విగ్రహం గురించి శెట్టివారిపల్లె గ్రామస్తులు కొప్పర్తి కిరణ్ కుమార్ రెడ్డి, కొప్పర్తి పార్థసారధి రెడ్డి (అమెరికా సాఫ్ట్వేర్ ఇంజనీర్) తనకు సమాచారం అందించారన్నారు. గతంలో వర్షాభావ పరిస్థితుల్లో భూమిలో ఉన్న ఈ వీరగల్లు విగ్రహాన్ని కొప్పర్తి బాలసుబ్బారెడ్డి అనే వ్యక్తి బయటకు తీసి పూజలు చేయటంతో వర్షాలు పడేవన్నారు. ఆ తర్వాత మరలా దీన్నిభూమిలో పాతిపెట్టే వారని తెలిపారు.రహదారి మరమ్మత్తులు, రహదారి విస్తరణ పనులు పలుమార్లు జరుగుతుండడంతో బాల సుబ్బారెడ్డి ఈ విగ్రహాన్ని మరల బయటికి తీసి పెట్టారని రమేష్ వెల్లడించారు. బాల సుబ్బారెడ్డి ప్రస్తుతం కాలం చెందారు.శెట్టివారిపల్లె గ్రామం ప్రముఖ దంత వైద్య నిపుణులు కొప్పర్తి నారాయణరెడ్డి స్వగృహం ఎదురుగా ఈ విరగల్లు విగ్రహం ఉందని తెలిపారు. విగ్రహం గురించి ప్రముఖ స్తపతి ,వాస్తు శిల్ప కళా వచస్పతి ఈమని శివనాగిరెడ్డికి తెలుపుగా ఆయన ఇది 16వ శతాబ్దం కాలం నాటిదని స్పష్టం చేశారని ఆయన వివరించారు.



# మెగా డీఎస్సీ విడుదల చేయాలి

**● డివైఎఫ్ఐ, డీఈఓ కార్యాలయం ముట్టడి**



**ఉరవకొండ ఏప్రిల్ 15:-** డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలని కోరుతూ ఆర్ట్స్ కాలేజ్ నుంచి డీఈవో కార్యాలయం వరకు నిరుద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం డీఈవో ముందు ధర్నా నిర్వహించి డీఈఓ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జీ రామన్న, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కసాపురం రమేష్, జిల్లా అధ్యక్షుడు బాలకృష్ణ ఎస్ ఎఫ్ ఐ జిల్లాఅధ్యక్ష కార్యదర్శి ఒతురు పరమేష్,సిద్దు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి హోదాలో మొదటి సంతకం పెట్టి మొదటికే డీఎస్సీ అభ్యర్థులని మోసం చేశారని ఆరోపించారు. 10 నెలలు గడిచిన మొదటి సంతకాన్ని అమలు చేసే పరిస్థితి లేనప్పుడు వారంలోనే మెగా డీఎస్సీని విడుదల చేస్తామని ముఖ్యమంత్రి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇప్పటికి అనేక ప్రకటనలు చేసి నిరుద్యోగులను తీవ్రంగా మోసం చేశారని తెలిపారు.వెంటనే మెగా డీఎస్సీ విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేసిన పట్టించుకోకపోతే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎక్కడికి వెళితే అక్కడే ఆందోళనకు దిగవలసి వస్తుందని తెలిపారు. అనంతపురం జిల్లాకు డీఎస్సీలో 1000 %ూ+ు% పోస్టులు పెంచాలి. జిల్లా అభ్యర్థులందరికీ ఒకే పేపర్ ఉండేలాగా పరీక్షలు నిర్వహించాలి, ఏకోపాధ్యాయ పాఠశాలలో కూడా ద్వితీయ ఉపాధ్యాయ పోస్టు భర్తీ చేయాలి. డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నూరుల్లా, సురేంద్రబాబు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సిద్దు, పరమేష్ జిల్లా ఉపాధ్యక్షులు తరిమెల గిరి,భీమేష్ , సాయి పాల్గొన్నారు.

# కూటమి పార్టీ నాయకులు మట్టి మాఫియా...

**● అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలి: వైఎస్ఆర్సీపీ నాయకులు**



**పులివెందుల ఏప్రిల్ 15:-** కూటమి పార్టీ నాయకులు మట్టి మాఫియా అడ్డా అదుపూ లేకుండా చిన్నరంగపురం పరిధిలోగల పిల్లిగుట్టలో మట్టి అక్రమ తవ్వకాలతో రూ.లక్షల్లో దండుకుంటున్నారు అని అక్రమ త్రవ్వక దారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్సిపి యువజన విభాగం పులివెందుల నియోజకవర్గ అధ్యక్షుడు వి.రామ్ లక్ష్మణ్ రెడ్డి,బాలక్క గారి వెన్నపూస ప్రతాప్ రెడ్డి ,రాజుల వివేకానంద రెడ్డి, రాజుల సుధీర్ రెడ్డి, వెన్నపూస రామ కేశవరెడ్డి లు పెద్ద రంగాపురం వైఎస్ఆర్సీపీ నాయకులు పులివెందుల తాసిల్దార్ నజీర్ అహ్మదుకు ఫిర్యాదు చేశారు. అనంతరం వైఎస్ఆర్సీపీ నాయకులు మాట్లాడుతూ పులివెందుల మున్సిపాలిటీ చిన్నరంగాపురం సమీపంలో గల పిల్లిగుట్ట నుంచి అధికారుల అనుమతులు లేకుండా ప్రతిరోజూ లక్షల రూపాయల విలువైన మట్టి రవాణా జరుగుతుంది అని ధనార్జనే ధ్యేయంగా సామాన్యుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ సామాన్యులను దోపిడీ చేస్తున్నారు. అని నూతన గృహ నిర్మాణాలకు,తోటలకు ఈ మట్టిని ఉపయోగిస్తుంటారు వారి అవసరాలను ఆసరాగా చేసుకుని వారి దగ్గర ట్రిప్ ట్రాక్టర్ కు సామాన్యుల చెంత రూ.2000 ల నుంచి రూ.3000 వేల వరకు డబ్బులు కాజేస్తున్నారు అని అన్నారు.ఇంత జరుగుతున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండటంతో మాఫియా ఆగడాలకు అంతులేకుండా పోతోందని ఎలాంటి అనుమతులు లేకపోయినా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ లక్షల రూపాయలు విలువైన మట్టిని తరలిస్తున్నారు. అని మట్టి మాఫియా , రాళ్ల మాఫియా ఆగడాలకు అధికారులు అడ్డుకట్ట వెయ్యకపోతే వైఎస్ఆర్సీపీ యువజన విభాగం ఆధ్వర్యంలో ధర్నాలు చేస్తామని అన్నారు.

# స్టాట్యూటరీ కమిటీ మీటింగ్" విక్టిమ్ కాంపెన్సేషన్

**● కేసులకు 10 లక్షల పరిహారము**

**కడప రూరల్ ఏప్రిల్ 15:-** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా ఎల్ వెంకటేశ్వరరావు కడప మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి మరియు ఇంచార్జ్ చైర్మన్-కం-జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు మరియు కడప సీనియర్ సివిల్ జడ్జి కె ప్రత్యూష కుమారి వారు, న్యాయ సేవా సదన్ కడప నందు "స్టాటిటరీ కమిటీ మీటింగ్" నిర్వహించడం జరిగినది.ఈ స్టాట్యూటరీ కమిటీ మీటింగ్ లో విక్టిమ్ కాంపెన్సేషన్ నంబర్:1/2023 కేసుకు ఐదు లక్షల పరిహారము, 3/2024 కు ఐదు లక్షలు పరిహారం నిర్ణయించడం జరిగినది. 2/2024 కేసు రిజెక్ట్ చేయడం జరిగినది కారణం ఏమనగా మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ కేసు కావున.అంతేకాకుండా ఈ కమిటీ ఆగస్టు 2024 నుండి మార్చి 2025 వరకు రివ్యూ వర్క్, లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నందు కేసుల పరిష్కారాలు తదితర అంశాలను చర్చించారు.ఈ కార్యక్రమంలో కడప అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్, కడప డిస్టిక్ రెవెన్యూ అధికారి, రాయచోటి రెవెన్యూ డివిజనల్ అధికారి, రాయచోటి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కడప గవర్నమెంట్ ప్లీడరు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మరియు స్టాట్యూటరీ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.



# కబడ్డీ పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం





**బేతంచెర్ల ఏప్రిల్ 15 :** డా"బీఆర్ అంబెద్కర్ 134వ జయంతి సందర్భంగా బేతంచెర్ల మండలం RS రంగాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో గెలుపొందిన టీములకు ఎమ్మెస్ ఎఫ్, ఎంఈఎఫ్ నాయకులు మరియు అంబేద్కర్ యూత్ సభ్యులు మంగళవారం బహుమతులు ప్రధానం చేశారు. హోరా హోరీగా జరిగిన పోటీలలో మొదటి బహుమతి10,000 బేతంచెర్ల టీమ్ గెలుపొందగా , రెండవ బహుమతి 8000 ని ప్యాపిలి టీమ్, మూడవ బహుమతి 6000 ను రంగాపురం mrn టీమ్ , నాల్గవ బహుమతి 4000 ను ముద్దవారం టీమ్, ఐదవ బహుమతి 2000 ని బుగ్గనపల్లె టీమ్ , ఆరవ బహుమతి 1000 ని రంగాపురం ఉదయ్ టీమ్ సొంతం చేసుకుంది. ఈ బహుమతులను స్పాన్సర్ లు వేదికపై బహుకరించారు.

# రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు

**బేతంచెర్ల ఏప్రిల్ 15 :**బేతంచర్ల పట్టణ రైతు సంఘం ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి చెన్నకేశవ స్వామి తిరుణాల సందర్భంగా రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను బండ సైజు 15 ఘ. అడుగులు నిర్వహిస్తున్నట్లు మంగళవారం తెలిపారు. వారు మాట్లాడుతూ... మొదటి బహుమతి 50,000 రెండవ బహుమతి 40,000 మూడవ బహుమతి 30,000 నాల్గవ బహుమతి 20,000 ఐదవ బహుమతి 10,000 రూపాయలు పెట్టినట్లు వారు తెలిపారు. ఈనెల ఏప్రిల్ 17 న బేతంచర్ల పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి భజన మందిరం లో తమ పేర్లను నమోదు చేసుకొను వచ్చునని వారు తెలిపారు. పాల్గొను వృషభ రాజులకు ఎంట్రీ ఫీజు 500/- రూపాయలు మాత్రమే.పూర్తి వివరాలకు 9848759195,9885849113,9848965056 నంబర్లను సంప్రదించవలసిందిగా వారు కోరారు.

# ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న APSSDCL చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి



**డోన్ ఏప్రిల్ 15 :** మంగళగిరిలోని తెలుగుదేశంపార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన "ప్రజావేదిక" కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి గారితో పాటు... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ సురేంద్ర, కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి.వి.జి.కుమార్ ప్రజావేదిక కు వచ్చిన అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు వారి నుండి నేరుగా సమస్యలను తెలుసుకొని, అర్జీదారుల నుంచి వచ్చిన ప్రతి అంశాన్ని పరిశీలించి, సంబంధిత అధికారులకు వెంటనే పంపిస్తూ పరిష్కార దిశగా చర్యలు తీసుకున్నారు.

# వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు



**నంద్యాల ఏప్రిల్ 15 :** వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు జిల్లా క్రీడా ప్రాధికారిక సంస్థ ఆధ్వర్యంలో మే 1 నుంచి మే 31వ తేదీ వరకు నెల రోజులపాటు గ్రామీణమరియు పట్టణ ప్రాంతాల్లో వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నామని జిల్లా క్రీడా అభివృద్ధి శాఖ అధికారి యం ఎన్ వి రాజు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు, సీనియర్ క్రీడాకారులు శిక్షణా శిబిరాల నిర్వహణ కోసం ఈనెల 17వ తేదీ లోపు " జిల్లా క్రీడా ప్రాధికారిక సంస్థ,స్పోర్ట్స్ కాంప్లెక్స్, పద్మా వతి నగర్ కార్యాలయం నంద్యాల" చిరునామాకు పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు, వివరాలకుఫోన్ నంబర్ 8712622576 సంప్రదించాలని కోరారు

# రష్యా బాటలోనే.. ట్రంప్ యుద్ధం !

ఉక్రెయిన్ యుద్ధం ఇంకా ముగియనే లేదు...ట్రంప్ రూపంలో మరో యుద్ధం మొదలయ్యింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడులతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. ఇది ఇంకా కొనసాగు తుండగానే గాజాపై ఇజ్రాయిల్ దాడులు కూడా ప్రభావం చూపాయి. ఇలా అంతర్జాతీయంగా జరుగుతున్న దాడుల కారణంగా ప్రపంచ మార్కెట్లు కుదుపునకు గురవుతున్నాయి. తాజాగా ట్రంప్ అమెరికా అధ్యక్షుడు కాగానే మరో రకమైన యుద్ధానికి తెరతీసారు. సుంకాలతో ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థపై దాడి మొదలు పెట్టారు. ఇది తమకూ వర్తిస్తుందని గుర్తించడం లేదు. అందుకే చైనా ధీటుగానే స్పందిస్తోంది. కొన్ని వస్తువులపై అమెరికాకు పోటీగా సుంకాలు విధించడంతో పాటు, మరికొన్న వస్తువులను అమెరికాకు సరఫరా చేయడం ఆపేసింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడితో ఒక్క ఉక్రెయినే కాకుండా రష్యా కూడా కోలుకోలేని విధంగా దెబ్బతింది. అంతేగాకుండా యుద్ధానికి దిగితే విరమించుకోవడం అంత ఈజీ కాదని తెలిసి వచ్చింది. ఈవ్యవహారం సమసిపోక ముందే ఇప్పుడు ట్రంప్ తీరుతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక విధాలుగా ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. అంతకుమించి అమెరికాలో కూడా ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతు న్నారు. రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నారు. ట్రంప్ విధానాలను తూర్పారా బడుతున్నారు. అయినా ట్రంప్‌లో ఏ మాత్రం పశ్చాత్తాపం కనిపించడం లేదు. ప్రపంచ దేశాలు అన్నిటినీ ట్రంప్ వచ్చీరాగానే ఆందోళనలో పడేశాడు. అమెరికాలో చదువుకుంటున్న వారిని, అక్కడికి వెళ్లి ఉంటున్న వారిలో సైతం కంటిమీద కునుకు లేకుండా చేశాడు. ప్రపంచ దేశాల ప్రజలు ట్రంప్ చర్యలు చూసి నవ్వుకుంటున్నారు. సకల దేశాలపై విధించిన సుంకాల వివరాలను ట్రంప్



ప్రకటించారు. కొన్ని దేశాల విషయంలో మాత్రం కొంత ఉదారతను చూపారు. నిరుద్యోగం భారీగా పెరగడం, ద్రవ్యోల్బణం కట్టడి చేయడం లక్ష్యంగా సమస్యలను తొలగించేందుకు ట్రంప్ సంకల్పించారు. అమెరికా మహా సంపన్న దేశం. మహాశక్తిమంతమైన దేశం. వైజ్ఞానిక, సాంకేతిక నవకల్పనలు అన్నీ ఆ దేశ ప్రతిభా ఫలాలే. ప్రపంచ అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, ప్రయోగ శాలలు, ఉత్కృష్ట కంపెనీలు అమెరికా లోనే ఉన్నాయి. అమెరికా డాలర్ రిజర్వ్ కరెన్సీగా ప్రపంచ దేశాల ఆమోదం పొందింది. అమెరికా గ్రీన్ కార్డ్, అమెరికా పాస్‌పోర్ట్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మందిని ఆకర్శిస్తోంది. ఉద్యోగం దొరికితే చాలు అక్కడే స్థిరపడి పోవాలనుకునే భారతీయులు ఎందరో. చైనా, ఇండియాతో సహా అనేక దేశాలు తమ విదేశ మారక ద్రవ్య నిల్వలలో అత్యధిక భాగాన్ని అమెరికా బాండ్ల రూపంలో భద్రపరచుకుంటున్నాయి. ప్రపంచంలో ద్రవ్యలోటు లేని ఏకైక దేశం అమెరికాయే గనుక ఆ దేశ బాండ్లు తమకు ఆర్థిక భద్రత సమకూరుస్తాయని ప్రపంచ దేశాలు భావిస్తున్నాయి. దురదృష్ట వశాత్తు తమకు ఎలాంటి లబ్ధిని సమకూర్చడం లేదని ట్రంప్‌ను గెలిపించిన అమెరికా ప్రజలు భావిస్తున్నారు. ఆయన ఏ ఉద్దేశ్యంతో ఈ సుంకాల యుద్ధం మొదలు పెట్టారో కానీ...అమెరికా అధ్యక్షుడుగా రెండోసారి గెలిచిన తరువాత డోనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు, చర్యలు సంచలనం కలిగిస్తున్నాయి. వాటి పర్యవసానాలు సుదీర్ఘకాలం ప్రపంచాన్ని, ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేయనున్నాయి. దేశదేశాల నుంచి ప్రతిభావంతుల వలసలు అమెరికాకు నిలిచిపోతాయన్న ఆందోళనలను ట్రంప్ పట్టించుకోవడం లేదు. సరుకుల వాణిజ్యానికి గణనీయమైన విఘాతం కలుగుతుంది. సరఫరా చైన్ ఒడిదుడుకులు ఎదుర్కొంటుంది. ట్రంప్ విధానాల పర్యవసానాలను ఎదుర్కోవడంలో చాలా సంపన్న దేశాలు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నాయి. ట్రంప్ ఏవో భ్రమలతో దబాయిస్తున్నారని అందరికీ అర్థమవుతుంది. అమెరికాలోకి దిగుమతి అవుతున్న సరుకులపై భారీ సుంకాలతో సంభవించే ధరల పెరుగుదలను అమెరికా ప్రజలు భరించలేరు. ద్రవ్యోల్బణం పెచ్చరిల్లుతుంది. లక్షలాది ప్రజలు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదమున్నది. ట్రంప్ చర్యల కారణంగా అక్కడ ప్రస్తుతం నిత్యావసర వస్తువులు ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితులను అమెరికా ప్రజలు సహించరు. అమెరికా ఫస్ట్ నినాదాన్ని స్వాగతిస్తూనే ట్రంప్ తీరును ఎండగడుతున్నారు. అమెరికన్లు కూడా ద్రవ్యోల్బణం తాకిడికి తీవ్రంగా గురవుతారు. ఇప్పటికే అమెరికా వ్యాప్తంగా అన్ని పెద్ద నగరాలలోను వేలాదిగా ప్రజలు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత పెరిగినప్పుడు ఈ ఆందోళనలు మరింత తీవ్రం కాక తప్పవు. అమెరికా ప్రజల ఆగ్రహావేశాలకు ట్రంప్ ఎలా ప్రతిస్పందిస్తారన్నది తెలియాల్సి ఉంది. అనవసరంగా తేనెతుట్టెను కదిపిన ట్రంప్, తనకూ పుతిన్‌కు పెద్దగా తేడా లేదని నిరూపించుకున్నారు. ఆధునిక యుద్ధాలు ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీస్తాయని అనుభవంలోకి వచ్చింది. అమెరికా బాండ్లపై వడ్డీ రేట్ల తీరుతెన్నులను ఆయన తప్పక పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. ట్రంప్ సుంకాల దెబ్బను కొన్ని దేశాలు తీవ్రంగానే ప్రతిఘటిస్తున్నాయి. స్పందిస్తున్నాయి. ప్రతీకార సుంకాలను చైనా విధించింది. నీ బెదిరంపులను పట్టుకోబోమని తేల్చింది. కెనడా, యూరోప్ గట్టిగా ప్రతిఘటిస్తున్నాయి. సుంకాల సమరాన్ని అమెరికా అనివార్యం చేస్తే, చైనా వెనుకడుగు వేసే ప్రసక్తే లేదు. రాజీ లేని పోరుకు బీజింగ్ సమాయత్తమై ఉన్నది. ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధంపై భారత్ ఆచితూచి అడుగేస్తోంది. మోదీ ప్రభుత్వం ఈ విషయమై జాగరూకతతో వ్యవహరించడం కూడా ముఖ్యమే. ప్రపంచ దేశాలపై విధించిన సుంకాలను 90 రోజుల పాటు నిలిపివేస్తున్నట్టు ట్రంప్ ప్రకటించడంతో అందరూ సంతోషిస్తున్నారు. ఈ యుద్ధ విరామంతో, ఆయనను ఆర్థిక వివేకం కలిగి ఆలోచన చేస్తే ఆయనతో పాటు..ప్రపంచ దేశాలకు కూడా మంచిదే. కానీ ఇలాగే సుంకాల యుద్ధం కొనసాగిస్తే...దానికి ఫలితం కూడా అనుభవించక తప్పదు. ట్రంప్ విధానాలతో ప్రపంచం ఆర్థిక మాంద్యంలోకి వెడుతోందని ఆర్థికవేత్తలు చాలా మంది గట్టిగా అభిప్రాయపడుతున్నారు. ఆర్థిక మాంద్యం ముంచుకు వస్తోందని కూడా పలువురు ఘంటాపథంగా చెబుతున్నారు.

# పర్యావరణ విధ్వంసం పట్టని ప్రజలు




- పెరుగుతున్న ఎండలతో జనం అవస్థలు
- మొక్కలు నాటాలన్న స్పృహ లేని సమాజం

**న్యూఢిల్లీ,ఏప్రిల్15:** పర్యావరణ విధ్వంసంపై దృష్టి పెట్టకపోవడంతో భానుడు చెలరేగి పోతున్నాడు. ఎండ వేడిమి, వడ గాడ్పులతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఉత్తరభారతం అయితే క్రమంగా నిప్పుల కొలిమిలా తయారవుతోంది. గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ యేడు చలికాలం వణికిస్తే.. ఎండాకాలం ఉడికిస్తోంది. ఇలాంటి విపరీత వాతావరణ పరిస్థితులకు మనం చేస్తున్న విధ్వంసం కారణమని గుర్తించడం లేదు. పాలకులతో పాటు.. ప్రజలు కూడా ఇందుకు బాధ్యులే. కొన్ని రోజులుగా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గిపోతోంది. మేఘాలు తొలగిపోయి పూర్తిగా పొడి వాతావరణం ఏర్పడడంతో సూర్యుని కిరణాలు నిటారుగా తాకుతుండ టంతో రేడియేషన్ పెరిగి భూమి బాగా వేడెక్కి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మే వరకు ఇదే పరిస్థితి కొనసాగ నుందని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో పరిశుభ్రత, పారిశుద్ధ్యానికి పెద్దపీట వేయాల్సిఉంది. పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యత కాదన్న రీతిలో ఉండడం వల్లనే చెట్లను నరికేస్తున్నా చోద్యం చూశారు. అందుకే ఏటా మొక్కలు నాటుతున్నా..భూగర్భ జలాలు ఇంకేలా చేస్తున్నా.. ఏయేటి కాయేడు దేశంలో ఎండలు మండి పోతున్నాయి. ఇకపోతే ప్రస్తుత పరిస్తితులు చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పుకోవాలి. అడవులను నరకడం, కాంక్రీట్ జంగల్‌ను పెంచడం, మొక్కల పెంపకాన్ని విస్మరించడం, భూగర్భ జలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు ఇందుకు కారణ మయ్యాయి. దీనికితోడు పర్యావరణ విధ్వంసానికి తోడ్పడే ప్లాస్టిక్ విపరీతంగా వినియోగిస్తున్నాం. ప్లాస్టిక్ ఎంతటి విధ్వంసం సృష్టిస్తుందో ఎండలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏటా విధ్వంసం జరుగుతున్నా దానిని అడ్డుకునే కఠిన చర్యలను అవలంబించడం లేదు. ఎవరికి వారు మాకేంటి లే అన్న ధోరణిలో ఉన్నారు. ఇవే మనలను అనేకానేక రోగాలకు కారణం చేస్తున్నాయి. ప్రధానంగా గతంలో ఎన్నడూ లేని విధంగా మంచినీటి సమస్య కూడా తీవ్రం అయ్యింది. ఇలాగే మనం ముందుకు సాగితే దేశం ఎడారిగా మారుతుందనడంలో సందేహం లేదు. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణ హితమైన చర్యలకు పాలకులు కట్టుబడకపోవడం వల్ల పచ్చదనం మాయమయ్యింది. పచ్చదనం అన్నది లేకుండా పల్లెల్లో ఉన్న చెట్లను ఎక్కడిక్కడ నరికి వేశారు. గతంలో ఇంటిముందు ఉండే చెట్లను కూడా డబ్బుకోసం అమ్ముకున్నారు. ఇప్పుడు చాలా గ్రామాల్లో కోతుల బెడద కారణంగా చెట్లను తెగనరికే స్తున్నారు. అందుకే తెలుగు రాష్ట్రాలు ఎండవేడిమికి అతలాకుతలం అవుతు న్నాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయి. మండే ఎండలకు తోడు రెండు రాష్ట్రాల్లోను తాగునీటికి కటకట ప్రారంభం అయింది. మూడునుంచి నాలుగు డిగ్రీలు సాధారణ ఉష్ణోగ్రతలకు అదనంగా నమోదవుతుండటంతో ప్రజలు బేజారెత్తుతున్నారు. ఉదయం నుండే మొదలవుతున్న ఎండవేడిమి సాయంత్రం అయినా ఎక్కడా తగ్గకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఏటా ఎండాకాలం బాధలను వానాకాలంటో గుర్తుంచుకోక పోవడం వల్ల మంచినీటి సమస్యలు పునరావృతం అవుతున్నాయి. తాగునీరు కాదుకదా రోజువారీ వాడకానికి సరిపడా నీటికి కూడా కటకట తప్పడం లేదు. ప్రధాన జలాశయాలు అడుగంటి పోవడంతో భూగర్భ జలాలు పాతాళానికి చేరుకున్నాయి. పాలకులు కూడా కఠినంగా చర్యలు తీసుకుని పర్యావరణ విధ్వంసాన్ని ఆపకపోతే రానున్న రోజులు మరింత భయంకరంగా ఉండడం ఖాయమని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు. ఇంతకాలం మనం చేసిన విధ్వంసం కారణంగానే అన్ని ప్రాంతాల్లో సాధారణం కన్నా మించి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కనీసం ఒక్కొక్కరు ఒక్కో మొక్క నాటుతూ పోయినా కొంతయినా ఉపశమనం లభించేది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే వైరస్‌లు ఇకముందు కూడా దాడి చేస్తాయని గుర్తించాలి. ప్రభుత్వాలను తిడుతూ కూర్చునే బదులు మన ఇంటినుంచే పరిశుభ్రత అన్నద అలవాటు కావాలి. మొక్కలను పెంచడం మన బాధ్యత కావాలి



# నేడు సంఘసంస్కర్త వీరేశలింగం పంతులు జయంతి





- వితంతు పునర్వివాహం కోసం పోరాడిన మహానుభావుడు

**రాజమండ్రి,ఏప్రిల్15:** కందుకూరి వీరేశలింగం పంతులు ఎన్నో సామాజిక రుగ్మతలను నిలదీశారు. వాటిని అడ్డుకున్నారు. ప్రజల్లో ఉన్న మూఢాచారాలను నిలదీసారు. తనవంతుగా సంస్కరణలతో ముందుకు సాగారు. వింతతు వివాహాలను ప్రోత్సహించి సమజాంలో ఆడపిల్లలకు రోణగా నిలిచారు. వీరేశలింగం పంతులు 1848 ఏప్రిల్ 16 న రాజమండ్రిలో పున్నమ్మ, సుబ్బారాయుడు దంపతులకు జన్మించారు. వీరి పూర్వీకులు ఇప్పటి ప్రకాశం జిల్లా లోని కందుకూరు గ్రామం నుండి రాజమండ్రికి వలస వెళ్ళడం వలన వారికి ఈ ఇంటి పేరు స్థిరపడిపోయింది. ఆయన సంఘ సంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశాలి. సాహితీ వ్యాసారంగంలో ఎక్కువగా కృషి చేసాడు. తెలుగు జాతికి నవయుగ వైతాళికుడుగా ప్రసిద్ది. వీరేశలింగం స్త్రీవిద్యకై ఉద్యమించి, ప్రచారం చెయ్యడమే కాక, బాలికల కొరకు పాఠశాలను ప్రారంభించాడు. మగపిల్లలతో ఆడపిల్లలు కలిసి చదువుకునే సహ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాడు కూడా. అంటరాని కులాలకు చెందిన పిల్లలను కూడా చేర్చుకుని మిగతా పిల్లలతో కలిపి కూర్చోబెట్టేవాడు. వారికి ఉచితంగా చదువు చెప్పడంతో పాటు పుస్తకాలు, పలకా బలపాలు కొనిచ్చేవాడు. అప్పటి సమాజంలో బాల్యంలోనే ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేసేవారు. కాపురాలకు పోకముందే భర్తలు చనిపోయి, వితంతువులై, అనేక కష్టనష్టాలు ఎదుర్కొనే వారు. దీనిని రూపుమాపేందుకు వితంతు పునర్వివాహాలు జరిపించాలని ప్రచారం చేయటమే కాకుండా ఎన్ని కష్టాలెదురైన ఆచరణలో పెట్టాడు. వీరేశలింగానికి నాలుగేళ్ళ వయసులో తండ్రి చనిపోయాడు. పెదతండ్రి, నాయనమ్మల పెంపకంలో అల్లారుముద్దుగా పెరిగాడు. ఐదో యేట బడిలో చేరి, బాలరామాయణం, ఆంధ్ర నామ సంగ్రహం, అమరం, రుక్మిణీ కళ్యాణం, సుమతీ శతకం, కృష్ణ శతకం మొదలైనవి నేర్చుకున్నాడు. పన్నెండో యేట రాజమండ్రి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు చదువులో చేరాడు. చిన్నప్పటినుండి, అన్ని తరగతులలోనూ, ప్రథమ శ్రేణిలోనే ఉండేవాడు. తన పదమూడో యేట బాపమ్మ (కందుకూరి రాజ్యలక్ష్మమ్మ) అనే ఎనిమిదేళ్ళ అమ్మాయితో బాల్యవివాహ మయింది. పెరిగి పెద్దయ్యాక వీరేశలింగం ఇటువంటి దురాచారాల నిర్మూలనకే కృషి చేసాడు. చదువుకునే రోజుల్లో కేశుబ్ చంద్ర సేన్ రాసిన పుస్తకాలు చదివి ప్రభావితుడయ్యాడు. విగ్రహారాధన, పూజలు మొదలైన వాటి మీద నమ్మకం తగ్గడమే కాక, దయ్యాలు, భూతాలు లేవనే అభిప్రాయానికి వచ్చాడు. ప్రజలకు అది నిరూపించడానికి అర్ధరాత్రి శ్మశానానికి వెళ్ళేవాడు. ఉపాధ్యాయుడిగా పిల్లలకు పాఠాలతో పాటు, సంఘ సంస్కరణ భావాలను బోధించాడు. సమాజంలోని దురాచారాలపై తన భావాలను వ్యాప్తి చెయ్యడానికి 1874 అక్టోబరులో వివేకవర్ధని అనే పత్రికను ప్రారంభించాడు. ఆంధ్ర దేశంలో బ్రహ్మసమాజం స్థాపించాడు. యువజన సంఘాల స్థాపన కూడా వీరేశలింగం తోనే మొదలయింది. సమాజ సేవ కొరకు హితకారిణి అనే ధర్మ సంస్థను స్థాపించి, తన యావదాస్తిని దానికి ఇచ్చేసాడు. 25 సంవత్సరాల పాటు రాజమండ్రిలో తెలుగు పండితుడిగా పనిచేసి, మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో తెలుగు పండితుడిగా ఐదేళ్ళు పనిచేసాడు. ఆయన 130కి పైగా గ్రంథాలు వ్రాసాడు. అన్ని గ్రంథాలు వ్రాసిన వారు తెలుగులో అరుదు. రాజశేఖర చరిత్ర అనే నవల, సత్య రాజా పూర్వ దేశయాత్రలు ఆయన రచనలలో ప్రముఖమైనవి. అనేక ఇంగ్లీషు, సంస్కృత గ్రంథాలను తెలుగులోకి అనువదించాడు. బడి పిల్లల కొరకు వాచకాలు వ్రాసాడు. స్వీయ చరిత్ర వ్రాసాడు. ఆంధ్ర కవుల చరిత్రను కూడా ప్రచురించాడు.

తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
బుధవారం, 16 ఏప్రిల్ 2025


# రిషభ్ పంత్‌పై సర్వత్రా విమర్శలు



లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో సోమవారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో లక్నో 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. సునాయసంగా గెలవాల్సిన ఈ మ్యాచ్‌లో రిషభ్ పంత్ చెత్త కెప్టెన్సీ లక్నో కొంపముంచిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా బౌలింగ్ మార్పుల విషయంలో పంత్ ఘోర తప్పిదం చేశాడు. అద్భుతంగా బౌలింగ్ చేసిన రవి బిష్ణోయ్‌ను సరిగ్గా వాడుకోలేకపోయాడు. చివరి నాలుగు ఓవర్లలో చెన్నై సూపర్ కింగ్స్ విజయానికి 44 పరుగులు అవసరమయ్యాయి. క్రీజులో ఉన్న శివమ్ దూబే జిడ్డు బ్యాటింగ్‌తో విసిగించాడు. దాంతో లక్నో విజయం ఖాయమనుకున్నారు. కానీ 17వ ఓవర్‌లో రవి బిష్ణోయ్‌తో కాకుండా శార్దూల్ ఠాకూర్‌తో వేయించి రిషభ్ పంత్ మూల్యం చెల్లించుకున్నాడు. ఈ ఓవర్‌లో ధోనీ వరుసగా రెండు బౌండరీలు బాది మూమెంటమ్‌ను తమవైపు తిప్పుకున్నాడు. ఈ మ్యాచ్‌కు ముందే డ్యూ కారణంగా రెండో బాల్ తీసుకొచ్చారు. ఆ సమయంలో స్పిన్నర్‌తో బౌలింగ్ చేయించి ఉం? లక్నోకు ఫలితం దక్కేది. ఆ సమయంలో కామెం?టర్లు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ముంబై-ఢిల్లీ మ్యాచ్‌లో సెకండ్ బాల్ రాగానే కర్ణ్ శర్మతో బౌలింగ్ చేయించాలని రోహిత్ శర్మ సూచించాడు. బంతిని అందుకున్న కర్ణ్ శర్మ వికెట్ తీసి ముంబై విజయంలో కీలక పాత్ర పోషించాడు. కానీ పంత్ మాత్రం శివమ్ దూబే.. స్పిన్నర్లపై అటాక్ చేస్తాడని భావించి పేసర్లకు బంతి ఇచ్చి మూల్యం చెల్లించుకున్నాడు. అప్పటి వరకు దూబే తీవ్రంగా తడబడ్డాడు. ఆ ఓవర్‌ను రవి బిష్ణోయ్‌తో వేసి ఉం? కచ్చితంగా వికెట్ లభించేదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కేకేఆర్‌తో మ్యాచ్‌లో ధోనీ.. స్పిన్నర్ అయిన సునీల్ నరైన్ బౌలింగ్‌లో ఔటయ్యాడని గుర్తు చేస్తున్నారు. ఈ మధ్య కాలంలో ధోనీ పేస్ బౌలింగ్‌ను ఆడినట్లు స్పిన్ ఆడలేకపోతున్నాడని కామెంట్ చేస్తున్నారు.


# చెన్నై, సన్ రైజర్స్ జట్లలో మార్పులు




చెన్నై సూపర్ కింగ్స్ రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ స్థానంలో ముంబైకి చెందిన ఆయుష్ మాత్రేను జట్టులోకి తీసుకుంది. రాజస్థాన్ రాయల్స్ తో మ్యాచ్ సందర్భంగా కుడి మోచేయికి గాయం అయింది. ఆ తర్వాత రెండు మ్యాచ్ లు ఆడిన రుతురాజ్.. చిన్నపాటి ఫ్రాక్చర్ మోచేయిలో ఉందని తేలడంతో ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. దీంతో కోల్ కతా నైట్ రైడర్స్ తో జరిగిన మ్యాచ్ నుంచి ఎంఎస్ ధోనీ కెప్టెన్ గా బాధ్యతలు చేపట్టాడు. ఈ మ్యాచ్ లో ఘోర పరాజయం పాలైన చెన్నై.. ఆ తర్వాత లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన మ్యాచ్ లో అద్భుత విజయం సాధించింది. దీంతో వరుసగా ఐదు మ్యాచ్ ల్లో ఎదురైన పరజాయాల పరంపరకు అడ్డుకట్ట వేసింది. మాత్రేను రూ.30 లక్షలకు సీఎస్కే కొనుగోలు చేసింది. దేశవాళీల్లో 9 ఫస్ట్ క్లాస్ గేమ్ లు , 7 లిస్ట్ ఏ గేమ్ లను ముంబై ఆడాడు. ఓవరాల్ గా 962 పరుగులు సాధించాడు. రోహిత్ శర్మకు బిగ్ ఫ్యాన్ అయిన మాత్రే.. ఇక నుంచి ధోనీ కెప్టెన్సీ లో ఆడనున్నాడు. చెన్నై తర్వాతి మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ తో ఈనెల 20న ముంబైలో ఆడుతుంది. సన్ రైజర్స్ హైదరాబాద్ కూడా తన జట్టులో ఒక మార్పు చేసింది. గాయం కారణంగా ఆడమ్ జంపా ఈ టోర్నీ మొత్తానికి దూరమయ్యాడు. ఈ సీజన్ లో కేవలం రెండు మ్యాచ్ లు ఆడి, అంతంతమాత్రంగానే రాణించాడు. జీషాన్ అన్సారీ స్పిన్నర్ గా రాణించడంతో జంపా దాదాపుగా పెవిలియన్ కే పరిమితమయ్యాడు. అతని స్థానంలో స్మరణ్ రవిచంద్రన్ ను ఎస్ఆర్ హెచ్ జట్టులోకి తీసుకుంది. తనను రూ.30 లక్షలతో ఒప్పందం చేసుకుంది. ఈ సీజన్ మొత్తానికి తను సన్ తో ఆడనున్నాడు. కర్ణాటకకు చెందిన స్మరణ్ రవిచంద్రన్.. దేశవాళీల్లో 7 ఫస్ట్ క్లాస్ గేమ్ లు, 10 లిస్ట్ ఏ మ్యాచ్ లు ఆడి 1100కు పైగా పరుగులు సాధించాడు. ఓవరాల్ గా స్పిన్నర్ స్థానంలో బ్యాటర్ ను ఎస్ఆర్ హెచ్ జట్టులోకి తీసుకున్నట్లయింది. ఇప్పటికే ఫియర్లెస్ బ్యాటింగ్ పవర్ తో నిండిన ఆరెంజ్ ఆర్మీలో స్మరణ్ కు అవకాశం దక్కడం కాస్త కష్టమేనని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇక ఈ సీజన్ లో ఎస్ఆర్ హెచ్ ఆరు మ్యాచ్ లు ఆడి రెండింటిలో మాత్రమే ఓడిపోయింది. ఇక నాలుగు మ్యాచ్ ల్లో పరాజయం పాలైంది. తన తర్వాతి మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ తో ముంబైలో గురువారం ఆడనుంది.

# పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో విరాట్ కోహ్లీ క్రేజ్

భారత దిగ్గట బ్యాటర్ విరాట్ కోహ్లీకి ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు. భారత్ గురించి తరచుగా చెడుగా మాట్లాడే పాకిస్తాన్ లాంటి దేశంలో కూడా విరాట్ కోహ్లీకి అభిమానులు ఉన్నారు. ఇండియాలో జరుగుతున్న ఐపీఎల్ 2025 లాగానే.. పాకిస్తాన్ సూపర్ లీగ్2025 పొరుగుదేశమైన పాకిస్తాన్‌లో ప్రస్తుతం జరుగుతోంది. పాకిస్తాన్ సూపర్ లీగ్‌లో భాగంగా సోమవారం రావల్పిండి క్రికెట్ స్టేడియంలో ఇస్లామాబాద్ యునై?డ్, పెషావర్ జల్మి జట్ల మధ్య ఒక మ్యాచ్ జరిగింది. అక్కడ విరాట్ కోహ్లీ క్రేజ్ కనిపించింది. ఆ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ అభిమాని కూడా కనిపించాడు. ఆ అభిమాని ధరించిన జెర్సీపై విరాట్ కోహ్లీ ఐకానిక్ నంబర్ 18 అని రాసి ఉంది. ఈ అభిమాని ఫోటో వెంటనే సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆ మ్యాచ్‌లో ఇస్లామాబాద్ యునై?డ్ జట్టు పెషావర్‌ను 102 పరుగుల తేడాతో ఓడించింది. ఈ సీజన్‌లో పాకిస్థాన్ సూపర్ లీగ్ మ్యాచ్ లో విరాట్ కోహ్లీ అభిమాని కనిపించడం ఇదే మొదటిసారి కాదు. శనివారం ముల్తాన్ సుల్తాన్స్, కరాచీ కింగ్స్ మధ్య మ్యాచ్ ప్రారంభానికి ముందు కరాచీలోని నేషనల్ స్టేడియం వెలుపల ఉన్న ఒక అభిమాని ఫోటో వైరల్ అయింది. అందులో ఆ వ్యక్తి విరాట్ కోహ్లీ పేరు, జెర్సీ నంబర్ 18 ఉన్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జెర్సీని ధరించి కనిపించాడు. విరాట్ కోహ్లీ గురించి చెప్పాలం?.. ప్రస్తుతం ఐపీఎల్ 2025లో బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం కోహ్లీ ఆర్సీబీ తరపున ఆడుతున్నాడు. ప్రతిసారీ లాగే ఈ సీజన్ లో కూడా విరాట్ కోహ్లీ బ్యాట్ నిప్పులు చెరుగుతోంది. విరాట్ కోహ్లీ ఇప్పటివరకు 6 మ్యాచ్ ల్లో 62 సగటుతో, 143 కం? ఎక్కువ స్ట్రైక్ రేట్ తో 248 పరుగులు చేశాడు. ఇందులో మూడు అర్ధ సెంచరీలు ఉన్నాయి. ఐపీఎల్ టోర్నమెంట్ లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో విరాట్ కోహ్లీ ఐదో స్థానంలో ఉన్నాడు. ఆర్సీబీ జట్టు విషయానికొస్తే ఆర్సీబీ 6 మ్యాచ్‌ల్లో నాలుగు విజయాలతో పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో ఉంది. ఈ సీజన్‌లో జట్టు అద్భుతమైన ప్రదర్శనకు విరాట్ కోహ్లీ ఫామ్ కూడా ఒక కారణం.




# 11ఏళ్ల రికార్డ్ బ్రేక్ చేసిన ధోనీ




2025 ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ మళ్లీ విజయం రుచి చూసింది. వరుసగా ఐదు ఓటముల తర్వాత, సోమవారం లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌పైతో జరిగిన మ్యాచ్?లో చెన్నై నెగ్గింది. లఖ్?నవూ నిర్దేశించిన 167 పరుగుల టార్గెట్?ను చెన్నై 19.3 ఓవర్లలోనే 5వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఈ క్రమంలోనే సీఎస్కే కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఖాతాలో అరుదైన రికార్డు చేరింది. ఈ మ్యాచ్‌ఖీలో 7వ స్థానంలో బ్యాటింగ్?కు దిగి ధనాధన్ ఇన్నింగ్స్?తో వింటేజ్ ధోనీని గుర్తుచేశాడు. 11 బంతుల్లోనే 26 పరుగులు (4 ఫోర్లు, 1 సిక్స్) తో ఔరా అనిపించాడు. అలా చెన్నై విజయంలో ధోనీ కీలక పాత్ర పోషించిన ధోనీకి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డ్ లభించింది. ఈ క్రమంలోనే మహీ ఐపీఎల్‌లో 11 ఏళ్ల రికార్డును తిరగరాశాడు. ఐపీఎల్ చరిత్రలో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు గెలుచుకున్న అతిపెద్ద వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. సోమవారం మ్యాచ్? నాటికి ధోనీ వయసు 43 సంవత్సరాల 280 రోజులు. ఈ క్రమంలోనే మాజీ ప్లేయర్ ప్రవీణ్ తాంబే రికార్డును బ్రేక్ చేశాడు. అతడు 2014 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ, కోల్‌కతా నైట్‌రైడర్స్?పై మ్యాచ్?లో 42 సంవత్సరాల 208 రోజుల్లో 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డ్ గెలుచుకున్నాడు.కాగా, ఐపీఎల్?లో ధోనికి ఇది 18వ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు. 2175 రోజుల తర్వాత ధోనీ ఈ అవార్డు అందుకున్నునాడు. చివరిసారిగా ధోనీ 2019లో ఢిల్లీ క్యాపిటల్స్?తో మ్యాచ్?లో ఈ అవార్డు గెలుచుకున్నాడు.

# చాహల్ మాయాజాలం.. కోల్‌కతాపై పంజాబ్ థ్రిల్లింగ్ విజయం

ఐపీఎల్ 18వ సీజన్‌లో భారీ స్కోర్ల మ్యాచ్‌లకు ఏమాత్రం తీసిపోని విధంగా లో స్కోరింగ్ గేమ్‌లోనూ ఉత్కంఠ రేకెత్తిస్తున్నాయి. ముల్లనూర్ వేదికా పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య మ్యాచ్ థ్రిల్లర్‌ను తలపించింది. కొండంత స్కోర్ కొడుతుందనుకున్న పంజాబ్ 15.3 ఓవర్లకే కుప్పకూలగా.. హిట్టర్లతో నిండి కోల్‌కతా ఇన్నింగ్స్ 15.1 ఓవర్లకే ఆలౌట్ అయింది. 112 పరుగుల ఛేదనలో యజ్వేంద్ర చాహల్ (4-28) విజృంభణతో అల్లాడిన డిఫెండింగ్ ఛాంపియన్‌ను ఆండ్రూ రస్సెల్(17) గెలిపించేందుకు సర్వశక్తులు ఒడ్డాడు. కానీ, యాన్సెన్ అతడిని బౌల్డ్ చేసి పంజాబ్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు.టీ20 క్రికెట్ అంటేనే సంచనాలకు నెలవు. అంచనాలు తలకిందులు కావడం అన్నది ఈ ఫార్మాట్‌లో మామూలే. ఐపీఎల్ 18వ సీజన్ అచ్చం అలానే సాగుతోంది. సన్‌రైజర్స్‌పై 245 రన్స్ కొట్టిన పంజాబ్ కింగ్స్.. సొంతగడ్డపై 111కే ఆలౌట్ అయింది. స్వల్ప లక్ష్యాన్ని అలవోకగా ఛేదిస్తుంది అనుకున్న కోల్‌కతా నైట్ రైడర్స్ అనూహ్యంగా 16 పరుగుల తేడాతో ఓడిపోయింది.



# మొదటి మ్యాచ్‌లో ఆకట్టుకున్న షేక్ రషీద్




చెన్నై సూపర్ కింగ్స్ 20 ఏళ్ల షేక్ రషీద్ కు అరంగేట్రం చేసే అవకాశం ఇచ్చింది. ఇప్పటి వరకు వరుస ఓటములతో బ్యాటింగ్ వైఫల్యంతో ఇబ్బంది పడుతున్న చెన్నైకు తురుపుముక్కలా దొరికాడు రషీద్. నిలకడైన, విధ్వంసకర ఓపెనింగ్ లేక చెన్నై ఇబ్బందిపడుతూ వచ్చింది. రషీద్ రావడం, కెప్టెన్సీ మార్పుతో జట్టులో కూడా చాలా ఛేంజ్ వచ్చింది. ఇన్నాళ్లు ఫ్యాన్స్ ఏది మిస్ అయ్యారో అది ఇప్పుడు జట్టులో కనిపిస్తోంది. తొలి మ్యాచ్‌లో షేక్ రషీద్ దుమ్మురేపాడు. చెన్నై విజయానికి కావాల్సిన రాబట్టడంలో లక్ష్యం దిశగా వెళ్లడానికి పునాది వేయడంలో కీలక పాత్ర పోషించాడు. రచిన్ రవీంద్రతో కలిసి చాలా కాలం తర్వాత చెన్నై జట్టు తరఫున మంచి భాగస్వామ్యం నెలకొల్పాడు. డిఫెన్సివ్ మోడ్‌లో ఆడుతున్న జట్టులో ఎదురు దాడితో ఇన్నింగ్స్ స్టార్ట్ చేశాడు. ఇప్పటి వరకు రకరక ప్రయోగాలు చేసిన చెన్నై జట్టు ఇప్పుడు అసలైన ఆటగాడికి అవకాశం ఇచ్చిందని ఫ్యాన్స్ అంటున్నారు. మొదటి మ్యాచ్‌లో ఓపెనింగ్ దిగిన షేక్ రషీద్... 19 బంతులు ఆడి 27 పరుగులు చేశారు. అతని స్ట్రైక్ రేట్ 142. ఇందులో ఆరు ఫోర్లు కొట్టాడు. చూడచక్కని ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ఆవేష్ ఖాన్ బౌలింగ్‌లో షాట్‌కు ప్రయత్నించి నికోలస్ పూరన్‌కు క్యాచ్ ఇచ్చి నిష్క్రమించాడు. ఫీల్డింగ్‌లో ఉన్నప్పుడు ఓ క్యాచ్ కూడా పట్టాడు. మంచి ఫీల్డింగ్‌తో ఆకట్టుకున్నాడు. షేక్ రషీద్ జీవిత కథ చాలా స్ఫూర్తిదాయకంగా ఉంది. ఈ యువ క్రికెటర్ పేదరికం, ఆర్థిక సమస్యలను ఎదుర్కొని %ఖ్రా% లోకి అడుగుపెట్టాడు. 24 సెప్టెంబర్ 2004న ఆంధ్రప్రదేశ్‌లోని గంటూరులో జన్మించాడు. తన ప్రొఫెషనల్ క్రికెట్ కెరీర్‌ను హైదరాబాద్‌లోని దిల్‌సుఖ్‌నగర్ నుంచి ప్రారంభించాడు. మొదటి సారిగా 2022 అండర్-19 ప్రపంచకప్‌నకు ఎంపికయ్యాడు. దీంతో తొలిసారి క్రీడా ప్రపంచానికి షేక్ రషీద్ పరిచయమయ్యాడు. రావడంతోనే జట్టు వైస్-కెప్టెన్‌గా ఎంపికవ్వడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. %జూఎ×ణ% కారణంగా రషీద్ టోర్నమెంట్‌లోని అన్ని మ్యాచ్‌లు ఆడలేకపోయాడు. ఆడినకొన్ని మ్యాచ్‌లలో మాత్రం బౌలర్ల భరతంపట్టి వారికి చుక్కలు చూపించాడు. రషీద్ ప్రపంచ కప్‌లో నాలుగు మ్యాచ్‌ల్లో సగటున 50 కం? ఎక్కువ పరుగులు సాధించాడు. అందులో 2 హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్ కూడా ఉన్నాయి. షేక్ రషీద్ విజయంలో తండ్రి షేక్ బాలీషా ప్రధాన పాత్ర పోషించాడు. శిక్షణా కేంద్రం చాలా దూరంలో ఉన్నప్పటికీ రోజూ తీసుకెళ్లి తీసుకురావడం ఇష్టంగా చేశారు. చిన్న వయసులోనే క్రికెట్‌లో రాణిస్తున్న రషీద్‌ను చూసి తండ్రి తన కష్టాన్ని మర్చిపోయారు. రషీద్ క్రికెట్ కెరీర్‌లో రాణిస్తున్న?ంలో తండ్రి రెండుసార్లు తన ఉద్యోగాన్ని కోల్పోవలసి వచ్చింది. షేక్ రషీద్ 2023 %ఖ్రా% వేలంలో మొదటిసారి కనిపించాడు. %జూఖ% అతన్ని రూ.20 లక్షలకు కొనుగోలు చేసింది. కాని మ్యాచ్‌లు మాత్రం ఆడలేదు. 2025 మెగా వేలంలో చెన్నై సూపర్ కింగ్స్ అతన్ని మరోసారి కొనుగోలు చేసింది. ఇప్పటివరకు రషీద్ 19 మ్యాచ్‌ల ఫస్ట్-క్లాస్ కెరీర్‌లో 1,204 పరుగులు సాధించగా, తన %ు%20 కెరీర్‌లో ఒక సెంచరీ, ఒక అర్ధ సెంచరీతో సహా 352 పరుగులు చేశాడు.




## విశ్వంభరకు స్పెషల్ అట్రాక్షన్‌గా రామరామ సాంగ్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి కాంపౌండ్ నుంచి వస్తోన్న సోషియో ఫాంటసీ ప్రాజెక్ట్ విశ్వంభర బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆశ్రిత వేముగంటి నందూరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా ఇటీవలే ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ రమ రామను విడుదల చేశారని తెలిసిందే. ఈ పాటకు మ్యూజిక్ లవర్స్ నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ పాట యూట్యూబ్‌లో నంబర్ 1 ప్లేస్‌లో –టె–ండింగ్ అవుతోంది. రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాటను ఎంఎం కీరవాణి కంపోజ్ చేయగా.. శంకర్ మహదేవన్, ఐరా ఉడుపి, లిప్సికా భాష్యం పాడారు. రామ రామ సాంగ్ విశ్వంభరకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదని తాజా వార్త చెప్పకనే చెబుతోంది. ఈ మూవీని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఇప్పటికే రిలీజ్ చేసిన విశ్వంభర –టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని మే 9న విడుదల చేయనుండగా.. మేకర్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది.

# అమీర్‌ను డైరెక్ట్ చేయనున్న వంశీపైడిపల్లి

కొంతకాలంగా వంశీ పైడిపల్లి బాలీవుడ్ ఎంటర్‌పై దృష్టి సారించాడు. అమీర్ ఖాన్ హీరోగా ఓ చిత్రాన్ని నిర్మించే క్రమంలో ఆయనకు స్టోరీ లైన్ చెప్పినట్లు తెలుస్తోంది. ఇప్పటికే తమిళనాడులో విజయ్‌తో ఓ సినిమాచేసిన వంశీ పైడిపల్లి ఇప్పుడు హిందీలోకి అడుగు పెట్టాలని చూస్తున్నారు. దిల్ రాజు ఈ సినిమాకు కూడా నిర్మాతగా వ్యవహరించబోతున్నట్టుగా చెబుతున్నారు. ఇటీవల ఆయన ప్రొడ్యూస్ చేసిన పాన్ ఇండియా లెవెల్‌లో మరో క్రేజీ ప్రాజెక్టు పట్టాలెక్కేలా కనిపిస్తోంది. బాలీవుడ్ సూపర్‌స్టార్ ఆమిర్ ఖాన్ , టాలీవుడ్ డైరెక్టర్ వంశీ పైడిపల్లితో సినిమా వర్కవుట్ అయ్యేలా ఉందన్న టాక్ వినిపిస్తోంది. టాలీవుడ్ వర్గాల్లో వినిపిస్తున్న న్యూస్ ప్రకారం.. వంశీ చెప్పిన సింగిల్–లైన్ ప్లాట్ ఆమిర్‌ని ఫిదా చేసిందట. దీంతో పూర్తి స్క్రిప్ట్ కోసం ఆమిర్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నాడని తెలుస్తోంది. వంశీ తన రైటర్స్ టీమ్‌తో స్క్రిప్ట్‌ని డెవలప్ చేస్తున్న స్టైల్ ఆమిర్‌కి బాగా నచ్చిందట. స్క్రిప్ట్ రెడీ అయిన వెంటనే మేకర్స్ ఆయనకు చెప్పబోతున్నట్టుగా తెలుస్తోంది. కొంతకాలంగా వంశీ పైడిపల్లితో పాన్ ఇండియా ట్రావెల్ చేస్తున్న దిల్ రాజు నే ఈ సినిమాకు కూడా నిర్మాతగా వ్యవహరించబోతున్నట్టుగా చెబుతున్నారు.



## కథ కోసం నానా తంటాలు పడతా: నాగ్ అశ్విన్

'కల్కి'లో ప్రతి సన్నివేశానికి బ్యాక్‌గ్రౌండ్‌లో ఎంతో వర్క్ చేశాం. తెరపై చూశాక అది ఫైటింగ్ సీన్ అంటారు. కానీ, దాని వెనక ఎంతో కష్టం ఉంటుందని దర్శకుడిగా తన అనుభవాలను పంచుకున్నారు నాగ్ అశ్విన్. తాజాగా కాలేజ్ స్టూడెంట్స్‌తో ముచ్చటించిన ఆయన ఇండస్ట్రీలో తన అనుభవాలను పంచుకున్నారు. వారితో కొన్ని ఆసక్తికర విషయాలను చెప్పారు. చేసే పని ఏదైనా వందశాతం కష్టపడాలి. షార్ట్ ఫిల్మ్, సినిమా ఏదైనా ఇదే చివరిది అని భావించి తీయాలి. నేను బుక్స్ బాగా చదువుతాను. సినిమాల కంటే పుస్తకాలు మనపై ఎక్కువ ప్రభావాన్ని చూపుతాయి. పరిశ్రమలో కొనసాగాలంటే పుస్తకాలు చదవడం కూడా ముఖ్యమే. మనం అనుకున్న కథను ప్రేక్షకులకు అర్థం అయ్యేలా రాయగలగాలి. ఒక సామాన్య కథను కూడా ఆసక్తిగా రాయాలి. ఆ సినిమా వెనక నా ఒక్కడి కష్టం మాత్రమే లేదు. అది ఒక టీమ్ కష్టం. టీమ్‌లోని అందరి సలహాలు వింటాను. చిన్నప్పటి నుంచి మహాభారతం గురించి తెలుసు. దాని ఆధారంగా సినిమా తీయాలంటే కొంచెం భయపడ్డానని చెప్పారు.



నేను కొన్ని ప్రాజెక్ట్‌లకు ఎడిటర్‌గా కూడా వర్క్ చేశాను. సినిమా బాగా రావడానికి ఎడిటింగ్ ప్రధానం. మొదట స్టోరీ రాసుకుంటాను. అందులోని పాత్రల ఆధారంగా నటీనటులను ఎంపిక చేసుకుంటాను. కల్కిలో పాత్రలు రాసిన తర్వాత మొదట అమితాబ్ బచ్చన్‌ను, తర్వాత ప్రభాస్‌ను సెలక్ట్ చేసుకున్నాను. ది నేను డైరెక్ట్ చేస్తే బాగుండేది అని ఏ సినిమాకు అనిపించలేదు. కానీ, 'ఖలేజా 'డియర్ కామ్రేడ్' సినిమాలను నేను ఎడిట్ చేసి ఉంటే బాగుండేది అనిపించింది. నాకు కామెడీ సినిమాలు అంటే ఇష్టం. ముఖ్యంగా జంధ్యాల సినిమాలు నచ్చుతాయి. నేను ఏదైనా రాసుకున్న తర్వాత రెండు నెలలకు అదే ఐడియా వేరే సినిమా –ట్రైలర్‌లో కనిపిస్తుంది. దీంతో దాన్ని పక్కన పెట్టాల్సి వస్తుంది. 2008లో ఒక కథ రాసుకున్నాను. జ్ఞాపకాలు, కలలు ఈ రెండు అంశాలతో రాశాను. ఇదే కాన్సెప్ట్‌తో వచ్చిన హాలీవుడ్ సినిమా 'ఇన్‌సెప్షన్' ట్రైలర్ చూశాక వారం రోజులు డిప్రెషన్‌లోకి వెళ్లాను. ఎంతో కష్టపడి కొత్తగా ఒక కథను రాస్తే గుర్తించే వారికంటే.. గతంలో వచ్చిన లవ్‌స్టోరీనే మరోసారి తెరకెక్కిస్తే దాని గురించి మాట్లాడేవారు ఎక్కువమంది ఉంటారు. అందుకే ఎప్పుడూ కొత్తగా రాసుకోవాలి. ఎక్కడా రాని పాయింట్ గురించి సినిమాలు తీయాలని అన్నారు.

## కథను నమ్మితే... ఇక రంగంలోకి దిగిపోతా...

**● నటుడు విజయ్ సేతుపతి స్పష్టీకరణ**

విజయ్ సేతుపతి హీరోగా దర్శకుడు పూరి జగన్నాథ్ ఓ సినిమా రూపొందించనున్న విషయం తెలిసిందే. అయితే ఈ సినిమాను ప్రకటించినప్పటినుంచి రకరకాల కామెంట్స్ వినిపిస్తున్నాయి. పూరి ఫామ్‌లో లేరని ఆయన స్క్రిప్ట్‌ను ఎందుకు ఎంచుకున్నారంటూ విజయ్ సేతుపతిని ట్యాగ్ చేస్తూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా దీనిపై ఈ హీరో స్పందించారు. దీనికి తనదైన శైలిలో సమాధానమిచ్చారు. పూరి జగన్నాథ్‌తో నేను చేయనున్న సినిమా షూటింగ్ జూన్‌లో ప్రారంభం అవుతుంది. గతంలో వారు చేసిన సినిమాల ఫలితాల ఆధారంగా దర్శకులను జడ్జ్ చేయను. స్క్రిప్ట్ నచ్చితే సినిమా చేస్తాను. పూరి చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. అందుకే అంగీకరించాను. ఇలాంటి కథ ఇప్పటివరకూ చేయలేదు. నేను ఎప్పుడూ కొత్త వాటికి ప్రాధాన్యం ఇస్తాను. గతంలో చేసిన స్టోరీలు రిపీట్ కాకుండా చూసుకుంటాను. ఈ సినిమాలో టబు ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆమె గొప్ప నటి. టాలెంటెడ్ కోస్టార్. గతంలో ఎప్పుడూ ఆమెతో కలిసి స్క్రీన్ పంచుకోలేదు. ఈ సినిమాలో ఆమెతో కలిసి నటించడం ఆనందంగా ఉంది. విజయ్ సేతు పతి: నేను ఇప్పటివరకూ చేసిన చిత్రాల్లో 'మహారాజ' నాకు ప్రత్యేకమైనది. అందులోని పాత్ర కష్టమైనది. పిల్లలపై జరుగుతోన్న అఘాయిత్యాలకు సంబంధించిన కొన్ని సన్నివేశాలు ఉన్నాయి. వాటిలో నటించేటప్పుడు వణికిపోయాను. 'సూపర్ డీలక్స్', 'ఉప్పెన'లోని పాత్రలు కూడా కష్టమైనవే. కానీ 'మహారాజ' నా హృదయాన్ని హత్తుకుంది. ఎందుకంటే నేను నిజజీవితంలోనూ ఒక కుమార్తెకు తండ్రినే కదా. నేను బలమైన సందేశం ఉన్న సినిమాలు ఎంచుకుంటాను. అదే నా బలం. పూర్తిగా వినోదాత్మక చిత్రాలలో నటించకూడదని కాదు.. వినోదంతో పాటు సందేశం కూడా ఉండాలి. పూరి సినిమాతో పాటు– మరో రెండు తమిళ ప్రాజెక్ట్‌లు చేస్తున్నాను. మిస్కిన్ దర్శకత్వంలో 'ట్రైన్' చిత్రంలో నటిస్తున్నాను. ఇది యాక్షన్ చిత్రం. దీనితో పాటు మరో మర్డర్ మిస్టరీలో నటిస్తున్నాను.



## గుడ్ బ్యాడ్ అగ్లీలో ఇళయారాజా పాటలు రీమిక్స్

**● మైత్రీ మూవీ మేకర్స్‌కు రాజా నోటీసులు**



టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కు ప్రముఖ సంగీత దర్శకులు ఇళయరాజా నోటీసులు పంపారు. తెలుగులో అగ్రగామి సంస్థగా సినిమాలు రూపొందిస్తున్న మైత్రీ మూవీ మేకర్స్ గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాతో తమిళ సినిమా పరిశ్రమలో అడుగుపెట్టింది. కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ హీరోగా యంగ్ డైరెక్టర్ ఆదిక్ దర్శకత్వంలో భారీ బడ్జెట్ పై ఏఇ÷ఖ సినిమాను నిర్మించారు. ఏప్రిల్ 10న వరల్డ్ వైడ్ గా రిలీజ్ అయిన ఈ సినిమా బ్లాక్ బెస్టర్ హిట్ టాక్ తెచ్చుకుని రికార్డ్ స్థాయి కలెక్షన్స్ రాబడుతోంది.అయితే ఈ సినిమాలో కొన్ని సీన్స్ లో ఒకప్పటి తమిళ్ సినిమాలలోని ఇళయరాజా సంగీతం అందించిన సాంగ్స్ ను గుడ్ బ్యాడ్ అగ్లీలో వారిని రీమిక్స్ చేసి ఉపయోగించారు. ఆ సదరు సీన్స్ థియేటర్స్ లో ఫ్యాన్స్ ఆ సాంగ్స్ ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు. అందుకు సంబందించి వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. అయితే తన పాటను అనధికారికంగా వాడుకోవటం పై ఇళయరాజా ఆగ్రహం వ్యక్తం చేసారు. సినిమాలో తన పాటలు వాడడం పై నోటీ–సులు ఇచ్చారు ఇళయరాజా. నష్టపరిహారం కింద తనకు ఐదు కోట్ల రూపాయలు చెల్లించాలంటూ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ కు నోటీ–సులు పంపారు ఇళయరాజా. గుడ్ బ్యాడ్ అగ్లీలోని మూడు పాటలను వెంటనే నిలిపివే యాలని 7 రోజుల్లోగా చిత్ర బృందం బేషరతుగా క్షమాపణ చెప్పాలని ఇళయరాజా డిమాండ్ చేసారు. మరి ఇప్పుడు మైత్రి మూవీ మేకర్స్ ఈ నోటిసులపై ఎలా స్పందిస్తారో చూడాలి.

## కొత్త చిత్రాలతో సందడి

**- న్యూ ఇయర్ సందర్భంగా పలు ప్రాజెక్టులు**

ఉగాదితో తెలుగువారందరికీ కొత్త సంవత్సరం ప్రారంభమైనట్టు– కేరళ, తమిళనాడు ప్రాంత వాసులకు ఏప్రిల్ 14తో నూతన సంవత్సరం మొదలైంది. ఈ విషును తారలంతా ఘనంగా సెలబ్రేట్ చేసారు. కోలీవుడ్, మాలీ వుడ్ హీరోలు తమ రాబోయే చిత్రాలకు సంబంధించి అప్ డేట్స్ షేర్ చేసుకున్నారు. అమరన్ తో సూపర్ హిట్ కొట్టిన శివ కార్తికేయన్ తాజాగా మురుగదాస్ డైరెక్షన్ లో చేస్తున్నసినిమా మదరాసి రిలీజ్ డేట్ కన్ఫర్మ్ చేసింది యూనిట్. సెప్టెంబర్ 5కే థియేటర్లలో బొమ్మ రాబోతుంది.మాలీవుడ్ స్టార్ యాక్టర్.. నివిన్ పౌలీ విషు సందర్భంగా ఓ సినిమాను స్టార్ట్ చేశాడు. బేబీ గర్ల్ అనే మూవీకి ఏప్రిల్ 14న కొబ్బరి కాయ కొట్టారు. ఫస్ట్ కుంచికో బొబన్ హీరోగా అనుకుంటే ఆయనకున్న కమిట్‌మెంట్స్ వల్ల డేట్ అడ్జస్ట్ చేయలేకపోవడంతో ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ నివిన్ చెంతకు చేరింది. 2023లో మలయాళంలో వచ్చిన గరుడన్ ఫేం అరుణ్ వర్మ ఈ చిత్రానికి దర్శకుడు. ఫహాద్ ఫజిల్, కళ్యాణీ ప్రియదర్శన్ జంటగా నటిస్తోన్న మూవీ ఒదుం కుతిరా చదూం కుతిరా ఫస్ట్ లుక్ పోస్టర్ విషు రిలీజ్ చేశారు. రొమాంటిక్ కామెడీ జోనర్‌లో క్రేజీ వెడ్డింగ్ స్టోరీగా తెరకెక్కిస్తున్నాడు డైరెక్టర్ అల్తాఫ్ సలీమ్. అలాగే తెలుగులో ఈగ తరహాలో మలయాళంలో ÷–లపైతో సరికొత్త ప్రయోగం చేస్తున్నారు. లవ్లీ అనే –టైటిల్‌తో తెరకెక్కుతోన్న మూ వీ నయా అప్డేట్ వచ్చింది. ఈ సినిమాను గతంలో ఏప్రిల్ 4న విడుదల చేయాలనుకోగా ఇప్పుడు మే 4కు పోస్ట్ పోన్ అయిం దని తెలుపుతూ పోస్టర్ రిలీజ్ చేసారు. మొత్తానికి పండగ కాను కాగా సినిమాల విశేషాలను ప్రేక్షకులతో షేర్ చేసుకున్నారు మేకర్స్.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656